## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:142 | బుధవారం డిసెంబర్ 17 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

## మహాత్మా గాంధీ ఆదర్శాలకు అవమానం

### ఎంజీ నరేగా రద్దుపై రాహుల్



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురావడానికి బిల్లు ప్రవేశపెట్టడాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. మహాత్మా గాంధీ ఆదర్శాలను అవమానించమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోందని దుయ్యబట్టారు. ఉద్యోగాలు ఇవ్వకుండా యువత భవిష్యత్తును నాశనం చేసిన మోదీ ప్రభుత్వం..ఇప్పుడు గ్రామీణ ప్రజలకు కూడా ఉపాధి లేకుండా చేస్తోందని మండిపడ్డారు. ఈ ప్రజా వ్యతిరేక బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ర్యాలీగా పార్లమెంటు వరకు వెళ్లి తమ నిరసనను తెలియజేస్తాయన్నారు. పేజి 2లో

## మేలోనే భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభం



- భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే ఏడాది (2026) మే నెలలో ప్రారంభం కానుంది అని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు.
- వాస్తవానికి జూన్ నాటికి ప్రారంభించాలనుకున్నా, ఒక నెల ముందుగానే అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు.
- విమానాశ్రయం కోసం అన్ని పనులు అందంగా సిద్ధం చేస్తున్నామని, వచ్చే నెల (జనవరి 2026) లో ట్రయల్ రన్ నిర్వహిస్తామని తెలిపారు.

విశాఖపట్నం: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అందంగా సిద్ధం చేస్తున్నామని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. వచ్చే నెలలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విశాఖలో రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో రాష్ట్ర మంత్రి లోకేశ్ సమక్షంలో జీఎంఆర్- మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రాజెక్టుకు సంబంధించిన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రాజెక్టు ప్రారంభ కార్యక్రమంలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. వచ్చే ఏడాది జూన్ నాటికి ఎయిర్‌పోర్టును ప్రారంభించాలనుకున్నామని.. పేజి 2లో

## కోల్‌కతా మెస్సి ఈవెంట్ ఘటన..రాజీనామా చేసిన క్రీడాశాఖ మంత్రి



అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి పర్యటన వేళ కోల్‌కతా స్టేడియంలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనపై బెంగాల్ ప్రభుత్వం దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర క్రీడల మంత్రి అరూప్ బిశ్వాస్ తన పదవికి రాజీనామా చేశారు. స్టేడియంలో గందరగోళం విషయంలో ఆయనపై తీవ్ర విమర్శలు వస్తుండడంతో.. ఈ ఘటనపై న్యాయబద్ధంగా దర్యాప్తు జరిగేందుకు వీలుగా తాను రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. పేజి 2లో

# ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశిత లక్ష్యాల సాధన



- వైద్యారోగ్య రంగంలో ప్రమాణాలకు పెద్దపీట
- ప్రజల జీవన ప్రమాణ్యాలు నెంచే యత్నం
- సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు
- వైద్యా ప్రముఖులతో చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్

వైద్యారోగ్య రంగంలో వివిధ ప్రమాణాలను అందుకునేలా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సూచనలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 2047 స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాల ద్వారా అంతిమంగా ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. ఆరోగ్య సమస్యల కోసం యోగాతో పాటు నేచురోపతిని ప్రోత్సహించాల్సి ఉందని అన్నారు. మంగళవారం సచివాలయంలో వైద్యారోగ్య రంగంలో అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందంతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరులకు సంబంధించిన డిజిటల్ హెల్త్ రికార్డులను సంజీవని ప్రాజెక్టు ద్వారా రూపొందిస్తున్నామని ఈ సందర్భంగా సీఎం తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాల్లో డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఈ వివరాలను సేకరించి ఇంటిగ్రేట్ చేశామన్నారు. రియల్ టైమ్‌లోనే వారి వివరాలు తెలుసుకునేలా సంజీవని ద్వారా ఇంటిగ్రేట్ చేస్తున్నామని చెప్పారు. వివిధ అంశాల్లో పౌరులకు సంబంధించిన ఆరోగ్య సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రివెంటివ్ వెల్ నెస్, డిజిటల్ ఏఐ ఎనేబుల్డ్ హెల్త్, హెల్త్ నాన్సింగ్ రిఫార్మ్స్ లాంటి కీలకమైన అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. పేజి 2లో

## మోడీతో భేటీ అంశాలు బయటకు ఎలా వచ్చాయి?

- ఎవరు లీకు చేసి ఉంటారో తెలుసుకోవాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరా



తెలంగాణలో బిజెపి నేతలు క్షేత్రస్థాయిలో సరిగా పనిచేయడం లేదని, పార్టీ బలోపేతంపై దృష్టి సారించడం లేదని ఇటీవల ప్రధాని మోడీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్రమోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే. పేజి 2లో

## బిఆర్ఎస్ పార్టీ సమావేశం 21కి వాయిదా

### వెల్లడించిన పార్టీ నేత హరీష్ రావు



ఈ నెల 19న జరగాల్సిన బీఆర్ఎస్ఎల్పీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం వాయిదా పడింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఐఅఫీ) ఆదేశాల మేరకు డిసెంబర్ 21న ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ సీనియర్ నేత హరీశ్ రావు వెల్లడించారు. పేజి 2లో

## జగన్‌కు అప్పట్లో రుషికొండపై ఉన్న శ్రద్ధ..

### మెడికల్ కాలేజీలపై లేదు: మంత్రి అనగాని



రేపల్లె: ఆర్థికంగా వెనకబడిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. బాపట్ల జిల్లా రేపల్లెలోని తెదేపా కార్యాలయంలో 41 మందికి రూ.86 లక్షల విలువైన చెక్కులను మంత్రి అందజేశారు. ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.10 కోట్లు ఇచ్చినట్లు చెప్పారు. ఐదేళ్ల వైకాపా పాలనలో ఏ పేదవాడికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందలేదన్నారు. పేజి 2లో

## పరకామణి లెక్కింపు ఇంకా పాతపద్ధతేనా?

### ఆధునీకరణ దిశగా సాగాలి...ఎఐ వినియోగం చేపట్టండి ఎపి హైకోర్టు కీలక సూచనలు




టీటీడీ పరకామణి లెక్కింపును ఆధునీకరించాలని రాష్ట్ర హైకోర్టు సూచించింది. ఆధునికకాలంలో కూడా పాతపద్ధతిలో లెక్కింపు సరికాదని తెలిపింది. పరకామణి చోరీ కేసుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఇరుపక్షాల న్యాయవాదుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. ఈ సందర్భంగా హైకోర్టు పలు కీలక సూచనలు చేసింది. తిరుమల శ్రీవారి పరకామణిలో జరిగే చోరీలను సాధారణ దొంగతనంగా చూడటానికి వీల్లేదని స్పష్టం చేసింది. పేజి 2లో

## ఏపీ వక్ఫ్ బోర్డ్ పనితీరు దేశానికి ఆదర్శం: చైర్మన్ అబ్దుల్ అజీజ్



- 820 ఎకరాల వక్ఫ్ భూమి స్వాధీనం, 89 అక్రమ సేల్ డీడ్లు రద్దు
- 3.50 కోట్ల అదనపు ఆదాయం, 46 శాతం వృద్ధి నమోదు
- డిజిటలైజేషన్ ద్వారా 15,618 ఎకరాల అదనపు భూమి గుర్తింపు
- ఇమామ్‌లు, మౌజాన్లకు పెండింగ్ గౌరవ వేతనాలు చెల్లింపు
- సరైన లీజ్ ఒప్పందాలు తప్పనిసరి చేస్తూ ఆర్డినెన్స్

**విజయవాడ, డిసెంబర్ 16 :** విజయవాడ కాళేశ్వర రావు మార్కెట్ వద్ద గల ఏపీ వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 9వ బోర్డ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ అజీజ్ మీడియా సమావేశం నిర్వహించారు. గత ఏడాది కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు పనితీరు దేశానికి ఆదర్శంగా నిలిచిందని అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. తాను బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వక్ఫ్ పాలనలో పూర్తిస్థాయి పారదర్శకత, చట్టబద్ధత, బాధ్యతాయుత పరిపాలన తీసుకొచ్చామని తెలిపారు. పేజి 2లో

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం

- గ్రామ స్థాయిలో కార్యకర్తల పోరాటం అద్భుతమైనది
- కాంగ్రెస్ ప్రజా పాలనను రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున దీవిస్తున్నారు
- విజన్ డాక్యుమెంట్ తో రాష్ట్రానికి భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులు
- 2047 నాటికి 1.39 లక్షల మెగావాట్ల విద్యుత్తు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం
- దేశంలో అతి ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు
- మధిర నియోజకవర్గంలో సర్పంచుల అభినందన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పటికే 85 శాతం స్థానాలు గెలుచుకుని కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని, ఇందిరమ్మ ప్రజా పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున దీవించి కాంగ్రెస్ నేతలను పెద్ద ఎత్తున గెలిపిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన మధిర నియోజకవర్గ కేంద్రంలో తాజాగా గెలిచిన సర్పంచుల అభినందన సభలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున స్థానాలు గెలుచుకొని విజయ దుందిబించి మోగించి చరిత్ర సృష్టించారని, పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా అత్యంత ప్రజాసామిక పద్ధతిలో జరుగుతున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫలితాలు హర్షించదగిన రీతిలో వెల్లడి అయ్యాయని డిప్యూటీ సీఎం అన్నారు. ఎవరు సర్పంచులుగా గెలిచిన ప్రభుత్వం తరఫున న్యాయం చేస్తాం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు సమానంగా అభివృద్ధి చేస్తాం అని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ విజయ దుందుభి లో కాంగ్రెస్ కార్యకర్తల కృషి పోరాటం అద్భుతమైనదని అన్నారు. మొదటి విడతలో చేపట్టిన నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు, ప్రతి ఇంటికి ఐదు లక్షలు ఖర్చు చేస్తున్న తీరు, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వారి పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 8,600 కోట్లు ఆర్టీసీకి చెల్లించిందని డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా అందులో 93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఇందుకు గాను ప్రభుత్వం 13,500 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 85% మంది 20 యూనిట్ల కింద ఉచిత విద్యుత్ కింద ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి చీరలు పంపిణీ చేస్తున్నామని వివరించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నాం అన్నారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు. దేశంలోనే అతి ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సాధించిందని అభివృద్ధి చెందిన గుజరాత్ లాంటి రాష్ట్రాలు కూడా తెలంగాణ లతో పోటీపడే పరిస్థితి లేదని డిప్యూటీ సీఎం అన్నారు. ఎక్కడ నదులకు ఆనకట్టలు కట్టాలి, ఏ ప్రాంతంలో రోడ్లు వేయాలి ఏ ప్రాంతంలో బుల్లెట్ ట్రైన్లు నడపాలి పరిశ్రమలు, విద్యాసంస్థలు, ఫార్మా, ఐటీ పార్కులు ఎక్కడ నెలకొల్పాలు అనేది విజన్ డాక్యుమెంట్ 2047లో వివరించామని డిప్యూటీ సీఎం తెలిపారు. 2017 కల్లా త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీని సాధించబోతున్నాం అందులో భాగంగా 1.39 లక్షల మెగావాట్ల విద్యుత్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం, ఎలా అందించబోతున్నామో ఈజన్ డాక్యుమెంట్లో వివరించామని డిప్యూటీ సీఎం తెలిపారు. విజన్ డాక్యుమెంట్ విడుదల చేసిన గంటల వ్యవధిలోనే 5.75 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తరలివచ్చాయి, భవిష్యత్తులో రాష్ట్రంలోకి పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలి రానున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు. మధిర నియోజకవర్గంలో 131 సర్పంచ్ స్థానాలకు గాను 90 స్థానాలకు పైగా కాంగ్రెస్ అభ్యర్థులు గెలుచుకొని రికార్డు సృష్టించారని 1983 నుంచి చూస్తే ఈ స్థాయిలో కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నడు కూడా ఇంత పెద్ద మొత్తంలో సర్పంచ్ స్థానాలు గెల్చుకోలేదని, తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అద్భుత విజయాలు సాధించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రతి సర్పంచ్ కూడా రాగద్వేషాలకు అతీతంగా పనిచేయాలని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనిచేస్తే నాయకుడు కాలేడు అని డిప్యూటీ సీఎం వివరించారు. ఈరోజు నుంచే సర్పంచుల బాధ్యత మొదలైంది కేవలం వ్యవసాయమే కాదు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు విద్యా, వైద్య రంగాలపై సర్పంచులు దృష్టి సారించాలని నిత్యం సమీక్షించాలని తెలిపారు. పిల్లలు ఎంత బాగా చదువుకొని పైకి వస్తే వారు ఊరు గురించి అంత బాగా ఆలోచిస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. సర్పంచులు పాఠశాలలను సందర్శించాలి అక్కడ బోధన ఎలా జరుగుతుంది వసతి సౌకర్యాలు ఎలా ఉన్నాయో సమీక్షించి ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలని తెలిపారు. విద్య, వైద్యం రంగాలపై సర్పంచులు ప్రత్యేకంగా దృష్టి సారించాలి ఈ రెండు అంశాలపై 24 గంటలు తాను అందుబాటులో ఉంటానని, ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా తనకు నేరుగా ఫోన్ చేయవచ్చు లేదా తన కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని డిప్యూటీ సీఎం తెలిపారు. అంతరాలు లేని సమ సమాజం సృష్టించడం, ప్రపంచంతో పోటీపడేలా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడమే ప్రజా ప్రభుత్వం ఎజెండా అని డిప్యూటీ సీఎం అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సమావేశం 21కి వాయిదా

మొదటి పేజీ తరువాయి

ఈ నెల 19వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొనడం కోసం వాయిదా వేయడం జరిగింది. ఈనెల 21న కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించే బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు పాల్గొననున్నారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోవడంలో చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ఈ సమావేశంలో చర్చ జరగనున్నది. గోదావరి, కృష్ణ జలాలను కొల్లగొడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దోపిడీని అడ్డుకోవడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రజల రైతాంగ సాగునీటి హకులను కాపాడుకోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని బీఆర్ఎస్ భావిస్తున్నది. ఏపీ జలదోపిడీపై తెలంగాణ ప్రజా ఉద్యమాలు ఎలా చేపట్టాలనే అంశంపై పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి అధినేత కేసీఆర్ లోతుగా చర్చించనున్నారు.

# జగన్‌కు అప్పట్లో రుషికొండపై ఉన్న శ్రద్ధ..

మొదటి పేజీ తరువాయి

కోటి సంతకాలంటూ వైకాపా నేతలు నాటకాలు మొదలుపెట్టారని మంత్రి విమర్శించారు. రెండేళ్లలో మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఒక్క మెడికల్ కాలేజీ కూడా పూర్తి చేయలేదన్నారు. జగన్‌కు అప్పట్లో రుషికొండపై ఉన్న శ్రద్ధ.. మెడికల్ కాలేజీలపై లేదని విమర్శించారు. 2019-24లో రాష్ట్రాన్ని అంధకారంలోకి తీసుకెళ్లారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ఉందని చెప్పారు. రానున్న రోజుల్లో విశాఖ ఐటీ హబ్‌గా మారుతుందన్నారు.

# పరకామణి లెక్కింపు ఇంకా పాతపద్ధతేనా?

మొదటి పేజీ తరువాయి

కానుకల రూపేణా వచ్చిన సొమ్ము చోరీకి గురయితే కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని హైకోర్టు తెలిపింది. పరకామణిలో కానుకల లెక్కింపు పక్రియను ఆధునీకీకరించాల్సిన అవసరముందని వెల్లడించింది. మానవ ప్రమేయాన్ని తగ్గించి.. యంత్రాలు, ఏఐ టెక్నాలజీని వినియోగించాలని తిరుమల తిరుపతి దేవస్థానానికి సూచించింది. టీటీడీలో ఇలాంటి చోరీ ఘటనలు జరుగుతున్నా కానుకలు లెక్కించేందుకు అదే పాత విధానాన్ని అనుసరించడం సరికాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. కానుకల లెక్కింపునకు సేవాభావంతో వచ్చిన భక్తులను దుస్తులు లేకుండా సోదాలు చేయడం, దొంగల్లా అవమానించడం తగదని పేర్కొంది. కానుకలు లెక్కింపునకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వినియోగించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ విషయంలో తగిన సూచనలు, సలహాలతో తమ ముందుకు రావాలని సూచించింది. ఈ క్రమంలోనే ఇరుపక్షాల న్యాయవాదులకు ఏపీ హైకోర్టు పలు సూచనలు చేసింది.

# ఏపీ వక్ఫ్ బోర్డ్ పనితీరు దేశానికి ఆదర్శం: చైర్మన్ అబ్దుల్ అజీజ్

మొదటి పేజీ తరువాయి



**ఆస్తుల రక్షణ, ఆదాయ వృద్ధి**

వక్ఫ్ ఆస్తుల రక్షణే ప్రధాన లక్ష్యంగా అక్రమ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ఈ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 953 అక్రమ ఆక్రమణ నోటీసులు జారీ చేసి, దాదాపు 820 ఎకరాల వక్ఫ్ భూమిని రక్షించేందుకు చర్యలు చేపట్టామని, వీటి విలువ సుమారు రూ.2,000 కోట్లు ఉంటుందని తెలిపారు. కర్నూలు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో సుమారు రూ.650 కోట్ల విలువైన వక్ఫ్ భూమి విషయంలో జరిగిన 89 అక్రమ సేల్ డీడ్లను రద్దు చేయించామని తెలిపారు. వక్ఫ్ బోర్డు చరిత్రలో తొలిసారిగా ఈ-టెండరింగ్ విధానం అమలు చేసి, హుండీలు, వాణిజ్య ఆస్తుల ద్వారా గణనీయమైన ఆదాయం సమకూర్చామని, గత ఏడాదితో పోలిస్తే రూ.3.50 కోట్ల అదనపు ఆదాయం సాధించి, దాదాపు 46 శాతం ఆదాయ వృద్ధి నమోదు చేసినట్లు వెల్లడించారు.

**డిజిటలైజేషన్, సంక్షేమం**

ఉమీద్ పోర్టల్ ద్వారా వక్ఫ్ ఆస్తుల డిజిటలైజేషన్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే ముందంజలో నిలిచిందని తెలిపారు. వక్ఫ్ భూమి విస్తీర్ణం 65,784 ఎకరాల నుంచి 81,402 ఎకరాలకు పెరిగిందని, అదనంగా 15,618 ఎకరాల వక్ఫ్ భూమిని గుర్తించగలిగామని పేర్కొన్నారు. అలాగే 100 శాతం వక్ఫ్ ఆస్తుల నమోదు పూర్తయ్యిందని స్పష్టం చేశారు. సంక్షేమ రంగంలో భాగంగా ఇమామ్‌లు, మౌజాన్లకు పెండింగ్‌లో ఉన్న 18 నెలల గౌరవ వేతనాలను రూ.1.35 కోట్లతో పూర్తిగా చెల్లించామని తెలిపారు. పేద ముస్లిం మహిళల కోసం తలీమ్-ఎ-హునర్ వంటి నూతన పథకాలు ప్రారంభించడంతో పాటు, విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యంగా ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమాలు అమలు చేయబోతున్నామని చెప్పారు.

**నిర్వహణ, పారదర్శకత**

వక్ఫ్ ఆస్తుల రక్షణ, అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో వక్ఫ్ బోర్డును మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. సరైన లీజులు, రీ-అగ్రిమెంట్లు లేకపోవడం వల్ల వక్ఫ్ ఆస్తులు అన్యాకాంతం కావడానికి ప్రధాన కారణమని, అందుకే వ్యవసాయ భూములు, కమర్షియల్ షాపులు అన్నింటికీ సరైన లీజ్ ఒప్పందాలు తప్పనిసరి చేస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చామని వివరించారు. ఐదు లక్షల రూపాయలకు పైగా ఆదాయం ఉన్న వక్ఫ్ సంస్థలకు తప్పనిసరిగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నియామకం చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

# మహాత్మా గాంధీ ఆదర్శాలకు అవమానం

మొదటి పేజీ తరువాయి

"మహాత్మా గాంధీ ఆలోచనలు, పేదల హక్కులపై ప్రధాని మోదీకి ముందు నుంచి తీవ్రమైన అయిష్టత ఉంది. గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావాలనే గాంధీ ఆలోచనకు ఎంజీ నరేగా ఓ సజీవ స్వరూపం. ఎన్నో ఏళ్లుగా ఇది లక్షలాది మంది గ్రామీణ ప్రజలకు జీవనాడిగా ఉంది. కొవిడ్ సమయంలో కూడా ఈ పథకం పేదలకు ఆర్థిక భద్రతను ఇచ్చింది. కాంగ్రెస్ తీసుకువచ్చిన ఎంజీ నరేగా ప్రధాని మోదీ ని ఎప్పుడూ కలవరపెడుతూనే ఉంది. కాబట్టి దీనిని బలహీనపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే దీనిని పూర్తిగా తుడిచిపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు" అని రాహుల్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు.

# మేలోనే భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

కానీ ఒక నెల ముందుగానే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఎడ్యుసిటీ ఉంటే ఎన్నో విద్యాలయాలు, యూనివర్సిటీలు పెట్టుకోవచ్చన్నారు. ఏవియేషన్ రంగంలో శిక్షణ ఇచ్చేందుకు ఇది ఉపకరిస్తుందని చెప్పారు.

అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తున్న భోగాపురం ప్రాంతాన్ని తొలి ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ హబ్‌గా ప్రభుత్వం నిలపనుంది. దీనిలో భాగంగా విజయనగరం-విశాఖపట్నం సరిహద్దుల్లో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటుచేయనుంది. గోవా గవర్నర్, మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు, జీఎంఆర్ గ్రూప్ సంస్థల ఛైర్మన్ గ్రంధి మల్లికార్జునరావు ఈ ప్రాజెక్టులో కీలకం కానున్నారు. దీనికి జీఎంఆర్-మాన్సాస్ ఎడ్యు సిటీ ప్రాజెక్ట్‌గా నామకరణం చేశారు.

# కోల్‌కతా మెస్సి ఈవెంట్ ఘటన.. రాజీనామా చేసిన క్రీడాశాఖ మంత్రి

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి తన రాజీనామా లేఖను పంపినట్లు వెల్లడించారు.

ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న విచారణ కమిటీ సూచనల మేరకు బెంగాల్ ప్రభుత్వం డీజీపీ రాజీవ్ కుమార్, బిధాన్‌నగర్ పోలీస్ కమిషనర్ ముఖేష్ కుమార్, యువజన వ్యవహారాలు క్రీడాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజేష్ కుమార్ సిన్హాలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఘటనలో లోపాలపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. బిధాన్‌నగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అనీష్ సర్కార్‌ను విధుల నుంచి సస్పెండ్ చేసి, శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు.

భారత పర్యటనలో భాగంగా శనివారం కోల్‌కతా స్టేడియానికి వచ్చిన మెస్సి కొన్ని నిమిషాల్లోనే అక్కడి నుంచి వెళ్లిపోవడంతో ప్రేక్షకులు ఆగ్రహానికి గురయ్యారు. సీసాలు, ప్లాస్టిక్ కుర్చీలను మైదానంలోకి విసిరారు. స్పాన్సర్ బ్యానర్లు, హోర్డింగ్‌లను చించివేశారు. కొంత మంది ప్రేక్షకులు బారికేడ్లను దాటి మైదానంలోకి దూసుకెళ్లారు. రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి అరూప్ బిశ్వాస్, ఈవెంట్ నిర్వాహకుడు శతద్రు దత్తాను అరెస్ట్ చేయాలని నినాదాలు చేశారు. దీంతో ఈ ఘటనపై దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం విచారణ కమిటీని ఏర్పాటు చేసింది.

# ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశిత లక్ష్యాల సాధన

మొదటి పేజీ తరువాయి

వైద్యారోగ్య రంగంలో మౌలిక సదుపాయాలు పెద్ద ఎత్తున పెరగాలన్నారు. ఏపీలో మెడ్‌టెక్ పార్కు ద్వారా అధునాతన వైద్య పరికరాలను రూపొందిస్తున్నామని సీఎం తెలిపారు. రోగం వచ్చిన తర్వాత తీసుకునే జాగ్రత్తల కంటే ఆ జబ్బు రాకుండా ముందస్తుగానే నియంత్రించేలా ప్రివెంటివ్ టెక్నాలజీస్‌పై దృష్టి పెట్టాలని సూచనలు చేశారు. తద్వారా వైద్యారోగ్యంపై వ్యయాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. వైద్యారోగ్య రంగంలో మరింత వినూత్నంగా ప్రాజెక్టులు చేపట్టేందుకు అత్యున్నత స్థాయి ఎక్స్‌పర్ట్ గ్రూప్ సలహాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రతీ రంగంలోనూ టెక్నాలజీ ద్వారా అత్యుత్తమ ప్రమాణాలు తీసుకుని రావాలన్నదే తమ లక్ష్యమని స్పష్టంచేశారు. సామర్థ్యాల పెంపుతో పాటు ప్రజలకు అత్యున్నత సేవలు అందాలన్నారు. క్వాంటం, ఏఐతో రియల్ టైమ్ డేటా విశ్లేషణ లాంటి వాటి ద్వారా ప్రజలకు సేవలు అందాలని చెప్పారు. ప్రస్తుతం ఏఐ ద్వారా నాలెడ్జి వ్యవస్థీకృతం అయ్యిందన్నారు. గ్లోబల్ కమ్యూనిటీకి సేవలు అందించేలా ప్రస్తుతం అంతా సామర్థ్యాలను పెంచుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కాగా... అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందంలో యూఎస్ ఏఐడీఎస్ ప్రతినిధి పీటర్ పాయిట్, డబ్ల్యూహెచ్‌వో సైంటిస్ట్ సౌమ్య స్వామినాథన్, ఎఐజీ ఛైర్మన్ డి.నాగేశ్వర్ రెడ్డి, సింగపూర్ ప్రతినిధి ప్రొఫెసర్ ఇక్ ఇంగ్ టియో, ఆర్తి అహుజా, రిజ్వాన్ కొయిటా, శ్రీకాంత్ నాదముని, గగన్ దీప్ కాంగ్, మార్గరెట్ ఎలిజిబెత్, నిఖిల్ టాండన్, ఇతర వైద్య నిపుణులు ఉన్నారు. ఈ సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, గేట్స్ ఫౌండేషన్ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీతో భేటీ అంశాలు బయటకు ఎలా వచ్చాయి?

మొదటి పేజీ తరువాయి



ఈ సమావేశం లో నేతలకు పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. అయితే ఈ భేటీలో ప్రస్తావించిన విషయాలు బయటకు వచ్చాయి. ఈ విషయంపై ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఎవరో కావాలనే ఈ విషయాలను లీకు చేశారన్గి ÷ర్ అయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారని గుర్తుచేశారు కిషన్‌రెడ్డి. కానీ మీటింగ్‌లో జరిగిన విషయాలను బయటకు ఎవరు ఎందుకు చెప్పారని మండిపడ్డారు. వారెవరో చెబితే వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాని మోదీ మీటింగ్‌లో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని మాత్రమే చెప్పారని పేర్కొన్నారు.

తెలంగాణలో బీజేపీని మరింతగా బలోపేతం చేయాలని మోదీ కోరారని అన్నారు. దక్షిణాది నుంచి ఇప్పటివరకు ఇద్దరు ఉపరాష్ట్రపతులు అయ్యారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రధాని మోదీపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. ఆయన అనైతికంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ స్థాయిని తగ్గించేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ విపక్ష నేతగా ఉండటం దురదృష్టకరమని కిషన్‌రెడ్డి విమర్శించారు.

జనసముద్రం


# మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు: సీపీ గౌష్ ఆలం

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 16 డిసెంబర్**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 16 2025న జరగనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం తెలిపారు.

ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందితో సమీక్షా సమావేశం అనంతరం ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు.

## ఎన్నికల వివరాలు:

మూడవదశ మండలాలు (5):కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక , ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ మరియు సైదాపూర్ ఐదు మండలాల పరిధి.

గ్రామ పంచాయతీలు: 111

మొత్తం పోలింగ్ కేంద్రాలు: 1034

ముఖ్య భద్రతాంశాలు: ప్రతీ మండలానికి ఒక ఏసీపీ అధికారిని కేటాయించామని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఎక్కువ పోలింగ్ కేంద్రాలు గల మండలాలలో ఇద్దరు ఏసీపీ లను సైతం కేటాయించామని తెలిపారు.

సున్నిత/సమస్యాత్మక కేంద్రాలు: గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారు.

బలగాల మోహరింపు: ప్రతి పోలింగ్







స్టేషన్‌లో స్టాటిక్ పోలీసు పార్టీ, మరియు ప్రతి మార్గంలో (రూట్) రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు.

స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్: ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు. ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు.

పోలింగ్ కేంద్రం నిబంధనలు: పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం. పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లు మరియు ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు.

## పోలీస్ సిబ్బంది కేటాయింపు:

మొదటి విడత ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 877 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో 06 ఏసీపీలు, 20 ఇన్స్పెక్టర్లు, 39 ఎస్సైలు, 40 ఏఎస్సై/ హెడ్ కానిస్టేబుల్స్, 460 కానిస్టేబుళ్ళు, 35 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 178హోంగార్డ్స్ తో 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పాటుగా అదనంగా ఈ విడతలో ఎన్.సీ.సీ. సభ్యులను కూడా వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు.

## కమ్యూనికేషన్ & నిఘా:

సమాచారం వేగంగా చేరవేసేందుకు 5 మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి, వైర్ లెస్ కమ్యూనికేషన్‌ను పూర్తి సంసిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ వివరించారు.

నిషేధాజ్ఞలు: శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (%దీచీూ%) లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.


## విజయోత్సవ ర్యాలీలపై నిషేధం:

ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు.సీపీ గౌస్ ఆలం ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి ఎస్పీ రోహిత్ రాజు

**జనసముద్రం న్యూస్ డిసెంబర్:16 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**





జిల్లాలో మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా రోహిత్ రాజు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా మూడో విడుతలో సమస్యాత్మక సెన్సిటివ్ హైపర్ సెన్సిటివ్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు పోలింగ్ సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా గొడవలు సృష్టించినా ఎట్టి పరిస్థితుల్లో వారిని వదిలే ప్రసక్తే లేదని వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు ఎన్నికల సమయంలో కేసులు నమోదయితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవుతారని అన్నారు జిల్లా ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించకోవాలని ఎస్పీ సూచించారు ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు తెలియజేయాలని కోరారు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఊరేగింపులకు ర్యాలీలకు అనుమతి లేదని బాణాసంచా కాల్చడం డీజేలు ఏర్పాటు చేయడం నిషేధమని తెలియజేశారు మూడో విడుతలో మొత్తం 249 పోలింగ్ స్థానాలలోని 1288 పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.సుమారుగా 1500 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు 1288 పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-619 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-134 అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 168 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 184 మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు 183 లను గుర్తించినట్లు తెలిపారు

# మంచిర్యాల జిల్లాలో 3వ విడత ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి,

- మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 16, 2025:**



2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరగనున్న 3వ విడత ఎన్నికల కొరకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి, రెండు విడతల ఎన్నికలను అధికారుల సమన్వయంతో జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని, ఈ క్రమంలో 3వ విడత ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ నెల 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, ఫలితాల వెల్లడి అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతుందని తెలిపారు. 3వ విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని చెన్నూర్, మందమర్రి, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ఇందులో 102 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 390 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలు ఏకగ్రీవం కాగా 98 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. 868 వార్డు సభ్యుల స్థానాలకు గాను 1 వేయి 905 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలలో నామినేషన్లు రాకపోవడం / సరైన నామినేషన్లు సమర్పించకపోవడం మినహాయించి 153 స్థానాలు ఏకగ్రీవం కాగా 711 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ఈ ఎన్నికలలో 52 వేల 810 మంది పురుషులు, 54 వేల 75 మంది మహిళలు, 4 మంది ఇతరులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయడంతో పాటు పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా, నిస్పక్షపాతంగా వినియోగించుకోవాలని తెలిపారు.

# ఆదర్శవంతమైన రక్తదానం.

**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ డిసెంబర్ 16**



హిందూ - ముస్లిం అంటే సోదర భావంతో ఉండే మన భారతదేశంలో కొంత మంది మతకల్లోలాలు సృష్టించి వేరు చెయ్యాలని చూస్తారు. అలాంటి చీడపురుగులను తరిమికొడడం మనమందరం ఒకటి అని నిరూపిద్దాం. స్వామియే శరణం అయ్యప్ప కోరుట్ల పట్టణంలోని బేబీ కేర్ చిల్డ్రన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జైనుద్దీన్ (12 నెలల పాపా) కు అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ సామాజిక సేవకులు మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా, కోరుట్ల సోషల్ సర్వీస్ - అమీర్ ఖాన్, రక్తదాతల అనుసంధాన కర్త - ఎనుగందుల ఉదయ్ కుమార్, సంప్రదించగా అదే సమయంలో ఉదయ్ కుమార్ పక్కనే ఉన్న "కస్తాల శ్రీహరి స్వామి" తనది ఓ పాజిటివ్ రక్తం అని పాపాకు నేను రక్తం ఇస్తా అని చెప్పి బ్లడ్ బ్యాంక్ వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.

అయ్యప్ప మలధారణలో ఉండి 12 నెలల పాపకు రక్తం అవసరం అని మాట వినగానే వెంటనే స్పందించి రక్తదానం చేసిన కస్తాల శ్రీహరి స్వామి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, సామాజిక సేవకులు మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా, ఉదయ్ కుమార్, అమీర్ ఖాన్, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

# నేనే ప్రభుత్వానికి లేఖ రాశా ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి డిసెంబర్ 17**





కూకట్పల్లి ఐడీపీఎల్ భూములపై విజిలెన్స్ విచారణ ప్రభుత్వ నిర్ణయం ఏమ్మెల్యే నిజాయితీకి నిదర్శనం కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని ఐడీపీఎల్ భూములపై సమగ్ర విచారణ జరిపించాలని అక్రమాలకు కబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసిన లేఖకు ప్రభుత్వం స్పందించింది. ఐడీపీఎల్ భూములపై విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించడాన్ని ఏమ్మెల్యే స్వాగతించారు.. విచారణ చేయాలని కోరడమే తన నిజాయితీకి నిదర్శనమన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలో తనను రాజకీయంగా ఎదుర్కోలేక కబ్జాల పేరుతో ఆరోపణలు చేస్తున్న నాయకులు ఇప్పటికైనా వారి వద్ద ఆధారాలు ఉంటే ప్రభుత్వానికి ఇవ్వాలని, మీడియా సంస్థలు కూడా ఆరోపణలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఆధారాలను చూడాలని కోరారు. గతంలోనూ తాను సంబంధిత అధికారులకు, కలెక్టర్ కు కబ్జాలపై ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఐడీపీఎల్ భూములపై విచారణ జరపలేదని రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.

# షార్ట్ సర్క్యూట్ కారణంగా సంభవించిన అగ్ని ప్రమాదం

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి డిసెంబర్ 17**



కూకట్పల్లి కెపిహెచ్బి డివిజన్ పరిధిలో నివాసం ఉంటున్న మేడ్చల్ జిల్లా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకురాలు రేవతి నివాసం నిన్న సాయంత్రం తీవ్రంగా అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో ఇంట్లోని సామాగ్రి, తినుబండారాలు పూర్తిగా కాలిపోయి ఆమె కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురైంది.

ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కెపిహెచ్బి డివిజన్ నాయకులతో కలిసి మంగళవారం రోజు రేవతి నివాసానికి వెళ్లి సంఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకుని ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధైర్యపడవద్దని, ఈ కష్ట సమయంలో పార్టీ తరఫున మరియు వ్యక్తిగతంగా తామందరం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

అనంతరం అవసరమైన సహాయాన్ని అందించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు రావాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి నాయకులు దేశబత్తుల సుధ, కెపిహెచ్బి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, సీనియర్ నాయకులు తూము శైలేష్, సూరిబాబు, మహేందర్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ థామస్ అల్టిట్యూడ్ హైస్కూల్లో ఘనంగా విజయ్ దివాస్ సంబరాలు

**పాఠశాల కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు**

**ఎల్కతుర్తి, డిసెంబర్ 16(జనసముద్రం)**





హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సెయింట్ థామస్ అల్టిట్యూడ్ హైస్కూల్ ప్రాంగణంలో విజయ్ దివాస్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు దేశభక్తి భావాలను ప్రతిబింబించేలా విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలను మరింత వైభవోపేతంగా తీర్చిదిద్దారు.వేడుకల ప్రారంభంలో విద్యార్థులు సమిష్టిగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశభక్తి గీతాలు, నృత్యాలు, వక్తృత్వ పోటీలు నిర్వహించగా, విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకుని దేశభక్తి భావాలను రగిలించాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ, విజయ్ దివాస్ ప్రాధాన్యతను వివరించారు. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగాలు చేసిన వీరుల సాహసం, త్యాగాలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. విద్యార్థులు దేశభక్తి, కర్తవ్యనిష్ఠతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, వైస్ ప్రిన్సిపల్ మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రే తిరుపతి, ఉపాధ్యాయులు ఆశా బేగం, సురేష్, రమేష్, సరిత, లావణ్య, మమతా, కవిత, శ్వేత, కావ్య, అనుష, స్వప్న, రమ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.విద్యార్థుల ఉత్సాహం, ఉపాధ్యాయుల సమన్వయంతో విజయ్ దివాస్ వేడుకలు అత్యంత స్ఫూర్తిదాయకంగా ముగిశాయి.

# అగ్ని ప్రమాదం ఘటనలో గృహ ఉపకరణాలు దగ్ధం.

**జన సముద్రం న్యూస్, పినపాక,డిసెంబర్ 16.**



పినపాక మండల కేంద్రంలో విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధమైన సంఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. పినపాక మండలం ప్రధాన రహదారిపై తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదురుగా ఉన్న దొడ్డ వెంకటేశ్వర్లు కు చెందిన ఇల్లు విద్యుత్ షార్ట్ గురైంది. ఈ నేపథ్యంలో గృహంలో ఉన్న పలు గృహపకరణాలు, ఇతర సామాగ్రి, పైకప్పు కాలిపోయినట్లు బాధిత వ్యక్తి తెలిపారు. ఈ సంఘటనలో దగ్ధమైన వస్తువుల విలువ రూ. 50 వేలు ఉంటుందన్నారు. ఫైర్ సిబ్బంది సంఘటన ప్రాంతానికి చేరుకొని మంటలు అదుపు చేశారు.

# మద్యం డబ్బు పంపిణీ అరికట్టడంలో అధికారులు విఫలం

- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ఎన్నికల నిర్వహణ వ్యవస్థ
- స్వేచ్ఛాయుత ఎన్నికలు సాధ్యమేనా
- ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు




**ఎల్కతుర్తి డిసెంబర్ 16 (జనసముద్రం)**
గ్రామీణ స్వరాజ్యాన్ని నెలకొల్పేందుకు జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పారదర్శకత ఓటర్లకు స్వేచ్ఛాయుత పరిస్థితులు లేకుండా పోయాయని ధర్మ సమాజ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఒక ప్రకటన ద్వారా విమర్శించారు నేడు తెలంగాణ గ్రామాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మద్యం ఏరులై పారుతున్న అభ్యర్థులు ఓటర్లకు ఒకరికి మించి ఒకరు డబ్బులు అధికంగా పంపిణీ చేస్తుంటే వాటిని అరికట్టడంలో రాష్ట్ర ఎన్నికల సంస్థ రాష్ట్ర పోలీసు విభాగం ఘోరంగా విఫలమవుతున్నట్టుగా నిరూపణ అవుతుంది రాజ్యాంగ సంస్థలను సైతం నిర్వీర్యం చేయడం గమనార్హం అని అన్నారు. ఎన్నికల్లో ఏరులై పారుతున్న మద్యం ఓటు కొనుగోలు కోసం డబ్బుల పంపిణీ మూలంగా నీతి నిజాయితీ కలిగిన ఉన్నత ఆశయాలతో రాజకీయాల్లో రాణించాలని వస్తున్న అతి సామాన్యమైన యువతకు అవరోధులుగా మారి వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ గ్రామాన ఓటు యొక్క విలువను శక్తిని తెలియజేయడంలో విఫలమవుతున్నట్టు స్పష్టంగా అర్థం అవుతుంది ఎన్నికల నిర్వహణ చూస్తే గ్రామాల్లో విష సంస్కృతి నాటుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రతి సామాన్యుడు సింహాసనం మీద కూర్చునేలా ప్రభుత్వ పాలన వ్యవస్థ ఉండాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రౌండ్ టేబుల్ సమావేశాల్లో నిర్ణయాత్మక వయస్సు వచ్చే ప్రతి వ్యక్తికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు ఉండాలని మహా పోరాటం చేసి బీసీ ఎస్సీ ఎస్టీ అందరికీ ఓటు హక్కు సాధించి పెట్టారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఇప్పటికీ గ్రామాల్లో ప్రజలకు ఓటు యొక్క విలువశక్తి తెలియజేస్తూ ఎన్నికల్లో మద్యం డబ్బు పంపిణీ చేయడాన్ని అరికట్టడంలో ప్రభుత్వ వ్యవస్థలన్నీ విఫల మవుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యం నిర్వీర్యం అవుతుందని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

# మూడోదశ స్థానిక సమరానికి సై అంటున్న ఓటర్లు.

- ఆన్ డ్యూటీ కల్పించడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఓటు వేసేందుకు సుముఖత





Page No: 31/48

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 16 డిసెంబర్**
కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో గల జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలలోని గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఆన్ డ్యూటీ (ఓడి) సౌకర్యం కల్పించడంతో "ఓటు" వేసేందుకు ఉత్సాహం కనబరుస్తున్నారు. డిసెంబర్ 17 న ఉదయం 7 గంటల నుండి 1 గంట వరకు కొనసాగే ఈ పోలింగ్ కు భారీ బందోబస్తు కూడా ఏర్పాట్లు చేశారు.రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్నికల ఫలితాలు వెల్లడించనున్నారు. ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి గ్రామంలో గల యువతీ, యువకులు మొదటిసారిగా ఓటు హక్కును వినియోగించుకునే దిశగా అడుగులు వేస్తున్నారు.ఆయా గ్రామాలలోని బి.ఎల్.ఓ. (అంగన్ వాడీ టీచర్లు) ఓటర్ స్లిప్ లను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. పోలింగ్ బూత్ లలో సెల్ ఫోన్లు, ఇంకు బాటిల్లు, స్టాంప్ ప్యాడ్ లు టెక్నాలజీ కి సంబంధించిన ఇతరత్రా సామాగ్రిని నిషేధించినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

# LSFI ( లా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) రాష్ట్ర కన్వీనర్‌గా భద్రాచలానికి చెందిన చంద్రకాంత్ ఎన్నిక



**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 16 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**
నిన్న ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ కార్యాలయంలో లా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (LSFI) రాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో భాగంగా LSFI నూతన రాష్ట్ర కన్వీనర్‌గా భద్రాచలానికి చెందిన చంద్రకాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా LSFI పేరెంట్ సంస్థ అయిన ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ కార్యదర్శి కె. పార్థసారథి మాట్లాడుతూ, లా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా గత రెండు దశాబ్దాలుగా లా విద్యార్థుల హక్కుల పరిరక్షణ, నాణ్యమైన న్యాయ విద్య అభివృద్ధి మరియు రాజ్యాంగ విలువల కాపాడటమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. లా విద్యార్థులు ఎదుర్కొనే ఏ సమస్య అయినా యూనియన్ వెంటనే స్పందిస్తూ పూర్తి అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.అలాగే భద్రాచలానికి చెందిన చంద్రకాంత్ ఇప్పటివరకు అనేక సందర్భాల్లో లా విద్యార్థుల సమస్యలపై పోరాటాలు నిర్వహించడమే కాకుండా, వివిధ సెమినార్లు, సమావేశాల్లో చురుగ్గా పాల్గొంటూ ఉద్యమాత్మక పాత్ర పోషించారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా మరింత ఉత్సాహంతో పనిచేస్తూ లా విద్యార్థులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కన్వీనర్ చంద్రకాంత్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. లా విద్యార్థుల సమస్యల పరిష్కారం, సంఘటిత పోరాటాలు మరియు LSFI సంస్థ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహ-కన్వీనర్లు అలీ హైదర్, క్రాంతి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన గుమ్లాపూర్ సర్పంచ్ ఉపసర్పంచ్



**చొప్పదండి(జనసముద్రం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్న నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతుందని చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ లింగాల ఆనంద్, ఉపసర్పంచ్ ఇనుకొండ రమణారెడ్డి మేడిపల్లి సత్యం గారి సమక్షంలో నేడు గంగాధరలోని ప్రజా కార్యాలయంలో భారాస నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు అభివృద్ధిని సైతం అన్ని రంగాల్లోపరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. రాబోవు రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాజేందర్, గంగయ్య గౌడ్, చందు, శ్రీకాంత్, మండల లక్ష్మయ్య, ఐలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కాలువ భూమి అక్రమణ దళితుల పొలాలకు దారి మూసివేత

- చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందచేత



**ఎల్కతుర్తి డిసెంబర్ 16 (జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల పరిధిలోని దండేపల్లి, దగ్గువారి పల్లె మధ్య ఉన్న డిబిఎం 20 ఎస్సారెస్పీ కాలువ ప్రభుత్వ భూమిని ఆక్రమించి సాగు చేసుకుంటూ, దళితుల పొలాలకు వెళ్లే మార్గాన్ని పూర్తిగా మూసివేస్తున్నారని దళిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సూరారం గ్రామానికి చెందిన బచ్చు శ్రీనివాస్ రావు ( తండ్రి రామారావు) ఎస్సారెస్పీ కాలువ భూమిని అక్రమంగా ఆక్రమించుకొని దళితుల వ్యవసాయ పొలాలకు వెళ్లే దారిని అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ విషయమై ప్రశ్నిస్తే మీరు ఏం చేస్తారో చేసుకోండి అంటూ బెదిరింపులకు పాల్పడు తున్నారని బాధితులు ఆరోపించారు. ఇదే అంశంపై గతంలో 2023లో గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయగా ఎస్సారెస్పీ అధికారులు పరిశీలించి వెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి దళితులను బెదిరిస్తున్న బచ్చు శ్రీనివాస్ రావు పై చట్టపరమైన చర్యలు తీసుకొని దళితుల పొలాలకు వెళ్లే దారిని వెంటనే ఏర్పాటు చేయాలని డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జూపాక ఎల్లయ్య, కామెరా తిరుపతి, గొల్లిన లింగమూర్తి, కామెరా గాలిబు, తదితరులు పాల్గొన్నారు, మొత్తం 15 మంది దళితుల రైతులకు ఈ మార్గం అత్యవసరమని పేర్కొంటూ తహసిల్దార్ తక్షణమే జోక్యం చేసుకొని న్యాయం చేయాలని కోరారు.

# క్రీడలు మనస్సుకు ఆహ్లాదాన్ని కలిగిస్తాయి.

**విద్యార్థులు ఆట పాటలతో విద్య ను కొనసాగించాలి.**
**పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు పి. చంద్రశేఖర్**






**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 16 డిసెంబర్**
కరీంనగర్ జిల్లా హుజరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట(బాలురు) ఉన్నత పాఠశాల క్రీడలకు నిలయంగా మారిందని, ఇట్టి క్రీడలు విద్యార్థులకు మానసిక ఆహ్లాదాన్ని కలిగిస్తాయని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.
ప్రతిరోజు సాయంత్రం వేళ క్రీడలకు ఒక పీరియడ్ కేటాయించనైనదని అట్టి పీరియడ్ లో విద్యార్థులు పిడి (ఫిజికల్ డైరెక్టర్) నేర్పించే ఆటలు, ఆస్వాదించాలని క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు.
విద్యార్థినీ, విద్యార్థులు
కబడ్డీ, కోకో, రన్నింగ్ రేస్, లాంగ్ జంప్, హై జంప్ తదితర క్రీడా సామర్థ్యాలను పెంపొందించుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలను కూడా సంపాదించుకోవచ్చని తెలిపారు. ఆరోగ్యవంతమైన శరీరంలో పటిష్టమైన మనస్సును రూపొందించడమే "విద్య" అని అట్టి విద్యను కేవలం నాలుగు గోడల మధ్యనే కాకుండా ఇండోర్, అవుట్ డోర్ గేమ్స్ ల ద్వారా కూడా విద్య నేర్చుకోవాలని, క్రీడలపై ఆసక్తిని పెంపొందించే దిశగా అడుగులు వేయాలని పిడి ప్రేమలత మేడం తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సిబ్బంది వెంకట్ రెడ్డి, జ్యోతి, డి.వరదరాజు, పి. సంపత్ రాం.రాజయ్య, బోధనేతర సిబ్బంది ఎల్లయ్య, తిరుమల, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే తాటిని మర్యాదపూర్వకంగా కలిసిన గెలుపొందిన 2 ఇద్దరు మహిళాసర్పం చులునునావత్.అనూషదేవి& ఊకె. ఆదిలక్ష్మి.

**ఇద్దరూ మహిళా సర్పంచులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే శ్రీ తాటి**

**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 16 బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెంజిల్లా.**





అశ్వారావుపేట మండలం అనంతరం గ్రామపంచాయతీ మరియు ములకలపల్లి మండలం వీ.కే రామవరం గ్రామపంచాయతీ సర్పంచులుగా ఎన్నికైన ఇద్దరు మహిళా సర్పంచులు మాజీ శాసనసభ్యులు, ట్రై కార్ మాజీ చైర్మన్ టిఆర్ఎస్ రాష్ట్ర నేత శ్రీ తాటి. వెంకటేశ్వర్లును మందపల్లి గ్రామంలో వారి నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా తాటి వారిని అభినందిస్తూ, శాలువాలతో సత్కరించి మిఠాయిలు తినిపించారు.
ఆదిలక్ష్మి గెలుపులో కీలక పాత్ర పోషించిన తాటి.రవి, ఊకే. అశోక్, బొర్రా. సుధాకర్, వగ్గేలా. నవీన్ గార్లను అభినందిస్తూ శాలువాలతో సత్కరించారు.
అనూష దేవి గెలుపులో ప్రధాన పాత్ర పోషించిన వారిని కూడా మాజీ ఎమ్మెల్యే అభినందించారు.
ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ బరగడ. కృష్ణ, ఈదుల. రాంబాబు, బానోత్. రత్న కిషోర్. నునావత్. బాబురావు, కొప్పుల .రాంబాబు, పద్దం .శ్రీను, జర్పుల. మధుబాబు, నునావత్. నందు, అజ్మీర.భరత్, బరగడ. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు సర్పంచులను గెలిపించి బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తున్న పార్టీ క్యాడర్ను మాజీ ఎమ్మెల్యే శ్రీ తాటి. వెంకటేశ్వర్లు అభినందించారు.

# విజ్ఞాన్ విద్యాలయంలో దీక్షా దివాస్ ఘనంగా వేడుకలు



**పాఠశాల వ్యవస్థాపకులు ప్రబాకర్**



ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామం విజ్ఞాన్ విద్యాలయంలో (ఇవి.) విజయ్ దివాస్ వేడుకలు ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు దేశభక్తి భావాలను ప్రతిబించించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.సమిష్టిగా వందేమాతరం గీతాన్ని అలపించారు. పాఠశాల కరస్పాండెంట్ సుధీర్ రావు మాట్లాడుతు సైనికులు మనదేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్నారు. మన కోసం ప్రాణాలు అర్పించిన జవానులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు ప్రబాకర్ రావ్ సుధీర్ రావు, సితార, షెహనాజ్, రాశి, శ్వేత, ఆసిఫా పాల్గొన్నారు.

# అవసరమైన 200 ఎకరాల భూమి ఇస్తాం

- ట్రాన్సిట్ క్యాంపస్‌లో వెంటనే తరగతులు ప్రారంభం
- ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు మంజూరు
- జిల్లాలకు అనుగుణంగా 9 కేంద్రీయ విద్యాలయాలు
- 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయండి
- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సిఎం రేవంత్ వినతి



హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఐఐఎంను మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. దేశంలో 19 రాష్ట్రాల్లో 1 కేంద్ర పాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎంలు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి సీఎం వెల్లడించారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేయడంతో పాటు అవసరమైన వసతులు కల్పనకు తాము సిద్ధంగా ఉన్నట్లు సీఎం తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా హైదరాబాద్‌కు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీ ఉందని, అనుకూల వాతావరణం, భిన్న రంగాల ప్రముఖులను అందజేసిన చరిత్ర హైదరాబాద్‌కు ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ లో ఐఐఎం ఏర్పాటు చేస్తే అది తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లల అవకాశాలను మెరుగుపర్చుతుందని సీఎం అన్నారు. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నూతనంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న పట్టణీకరణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు అవసరం ఉందని సీఎం అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, జోగులాంబ గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్, నిర్మల్ జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, ములుగు, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మందాడి అనిల్ కుమార్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటన కొనసాగుతోంది. మంగళవారం కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌తో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను నిర్మలా సీతారామన్‌కు సీఎం అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎఫ్ఆర్‌బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ కోరారు. యంగ్ ఇండియా స్కూళ్ల ప్రాజెక్టు డీపీఆర్‌ను పంపాలని ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి సూచించారు. దాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## 41 నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ పట్టివేత..

శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలోని ప్రధాన రహదారిపై ఎస్టీఎఫ్ ఏ టీమ్ లీడర్ అంజిరెడ్డి సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 41 మద్యం బాటిళ్ల ఢిల్లీ, గోవా ప్రాంతాల నుంచి మద్యం బాటిళ్లను కొనుగోలు చేసి తెలంగాణ తీసుక వస్తున్నారు. నాన్ డ్యూటి పె యిడ్ లిక్కర్ (ఎన్‌డీపీఎల్) కేసు నమోదు చేశారు. మద్యం బాటిళ్లను మీర్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు అంజిరెడ్డి తెలిపారు.

## సింగరేణి సీఎండీగా డి.కృష్ణ భాస్కర్ బాధ్యతల స్వీకరణ



సింగరేణి సంస్థ ప్రస్తుత సీఎండీ ఎన్.బలరామ్ ఏడు సంవత్సరాల డిప్యూటేషన్ అనంతరం మాతృ విభాగానికి తిరిగి వెళుతున్న నేపథ్యంలో సింగరేణికి సీఎండీ (ఎఫ్ఏసీ)గా దేవరకొండ కృష్ణ భాస్కర్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఆయన సింగరేణి భవన్ లో బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుత ఛైర్మన్ ఎన్. బలరామ్ నుండి బాధ్యతలను తీసుకున్నారు. ఆయనకు సింగరేణి డైరెక్టర్లు, జీఎంలు స్వాగతం పలికారు.

డి.కృష్ణ భాస్కర్ 2012 బ్యాచ్ కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ట్రాన్స్ కో సీఎండీగానూ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల స్పెషల్ సెక్రటరీగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

గతంలో ఆయన రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు కలెక్టర్ గా విధులు నిర్వహించారు. తెలంగాణ ఇండస్ట్రీస్ శాఖకు డైరెక్టర్ గానూ, రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక శాఖకు స్పెషల్ సెక్రటరీ గానూ వ్యవహరించారు.

# ఒడిశా రాష్ట్రంలో సింగరేణి మెగా పవర్ ప్రాజెక్టులకు ఈనెల 18న ఒప్పందం

- 2,400 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ లు, 2,500 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ల ఏర్పాటుకు
- ఒడిశా రాష్ట్ర ఐ.పి.ఐ.సి.ఓ.ఎల్ తో ఒప్పందం



ఒడిశా రాష్ట్రంలో సింగరేణి సంస్థ 4,900 మెగా వాట్ల సామర్థ్యం గల థర్మల్ మరియు గ్రీన్ ఎనర్జీ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆ రాష్ట్ర అనుబంధ సంస్థ అయిన ఇండస్ట్రియల్ ప్రమోషన్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఒడిశా లిమిటెడ్ తో ఈనెల 18న రెండు ప్రాథమిక ఒప్పందాలను కుదుర్చుకోనుందని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ వెల్లడించారు. మంగళవారం ఉదయం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన చేస్తూ సింగరేణి సంస్థ ఒడిశా రాష్ట్రంలో ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకుకు అనుబంధంగా 2,400 మెగావాట్ల (3%ఇ%800) సామర్థ్యం గల అల్ట్రా సూపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని దీనికి సంబంధించి ఐ.పి.ఐ.సి.ఓ.ఎల్ తో ఒప్పందం కుదుర్చుకోనున్నదని తెలిపారు. నైనీ బొగ్గు బ్లాక్ నుండి ఉత్పత్తి అవుతున్న బొగ్గును క్యాప్టివ్ థర్మల్ ప్లాంట్ కు వినియోగించాలన్న నిబంధన ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని, దీని వల్ల ఒడిశా రాష్ట్రంతో పాటు సింగరేణి సంస్థకి కూడా ఎంతో మేలు జరుగనుందని ఆయన వివరించారు. ఇదిలా ఉండగా సింగరేణి సంస్థ పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు ప్రణాళికలు వేస్తోందని, దీనిలో భాగంగా ఒడిశా రాష్ట్రంలో 1,000 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ లు, 500 మెగా వాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్, 500 మెగా వాట్ల పవన విద్యుత్తు ప్లాంట్ లు, మరో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని దీనిపై కూడా ఐ.పి.ఐ.సి.ఓ.ఎల్ తో ఈనెల 18వ తేదీన ప్రాథమిక ఒప్పందం కుదుర్చుకోనున్నామని తెలియజేశారు. ఒడిశా రాష్ట్ర ప్రయోజనాలు మరియు విద్యుత్ అవసరాల రీత్యా సింగరేణి సంస్థతో కలిసి తాము నడవడానికి సంసిద్ధంగా ఉన్నట్లు అందుకు ఈ రెండు ఒప్పందాలు దోహదం చేయనున్నాయని ఒడిశా రాష్ట్ర ఇండస్ట్రియల్ ప్రమోషన్ అండ్ ఇన్వెస్ట్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఒడిశా లిమిటెడ్ ప్రతినిధులు తెలియజేశారు. ఈ మేరకు ఈ నెల 18వ తేదీన ఇరుపక్షాల ఉన్నతాధికారుల సమక్షంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేయనున్నట్లు సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ వివరించారు.

## డిగ్రీ పట్టా లేని అజ్ఞానికి డాక్టరేట్ ఎలా... ?

### పార్టీ ల జెండాలు మోస్తూ... రంగులు మార్చే ఊసరవెల్లి పై అవే గుసగుసలు






జనసముద్రం
జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 16 డిసెంబర్
కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో గల ఓ అజ్ఞాని కి డిగ్రీ పట్టా లేకున్నా డాక్టరేట్ అందివ్వడంపై మేధావి వర్గాలు,మహిళా సామాజికవేత్తలు, విద్యావేత్తలు, ప్రశ్నించే గొంతుకలు బెంబేలెత్తుతున్నాయి. హుజురాబాద్ నియోజకవర్గం లో ఏ పార్టీ అధికారంలో ఉంటే అదే పార్టీకి జేజేలు కొడుతూ జెండాలు మోస్తూ గులాం గిరిగా వ్యవహరించడం పై తీవ్ర విమర్శలు వెల్లడవుతున్నాయి.

మొన్నటి వరకు డప్పు వాయించడంలో గిన్నిస్ రికార్డు అంటూ చావు డప్పు వాయిస్తూ పైశాచిక ఆనందం పొందడం విడ్డూరంగా మారింది.

నిన్నటి వరకు శవాల కాడ దందాలు పెడుతూ గజ్జె, డప్పు, దళితరత్న అంటూ యువతను పెడదారిన పెడుతూ ఊసరవెల్లిలా రంగులు మారుస్తూ ఉండడం వెన్నతో పెట్టిన విద్యగా మారింది.

అక్షరం ముక్క రాని అజ్ఞానికి డాక్టరేట్ అందించడం పై తీవ్ర విమర్శలకు దారితీస్తూ హుజురాబాద్ నియోజకవర్గం లో అవే గుసగుసలు నెలకొన్నాయి.

అంబేద్కర్ చూపిన మార్గంలో నడవకుండా డిగ్రీ పట్టా సంపాదించని వ్యక్తికి డాక్టరేట్ ఎలా అంటూ మేధావి వర్గాలు, సామాజిక విశ్లేషకులు ముక్కు మీద వేలు వేసుకొంటున్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో 100 స్థానాలు గెలుస్తామని చెప్పి చిత్తుగా ఓడిపోయారు

**ఆది శ్రీనివాస్ , ప్రభుత్వ విప్**




కేటీఆర్ పగటి కలలు కంటున్నాడ ని గతంలో పార్లమెంట్ ఎన్నికల్లో సారు,కారు,పదహారు అని దెబ్బతిన్నార ని అన్నారు అసెంబ్లీ ఎన్నికల్లో 100 స్థానాలు గెలుస్తామని చెప్పి చిత్తుగా ఓడిపోయార ని ఎంఎల్సీ ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు లేరుజూబ్లీ హిల్స్ లో జబ్బలు కొట్టారు.. కానీ కాంగ్రెస్ కు 51 శాతం ఓట్లు వచ్చాయ ని అన్నారు పదేళ్లు అధికారం ఇస్తే కేసీఆర్ ఫార్మ్ హౌస్ లో పడుతున్నారని తెలిపారు మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిత్యం 18 గంటలు పనిచేస్తున్నారు సర్పంచ్ ఎన్నికల్లో రెండు విడతల్లో కలిపి కాంగ్రెస్ పార్టీ 5500 పైగా సర్పంచ్ స్థానాలను గెలుచుకుంద ని అన్నారు కాంగ్రెస్ పార్టీకి 65 శాతం సీట్లు వచ్చాయ ని సిరిసిల్ల లో ఒక్క మండలం లో ఎన్నికలు జరిగితే విజయోత్సవ సభ పెట్టడం విడ్డూరం అని మిగతా మండలాల్లో ప్రభావం కోసం కేటీఆర్ జిమ్మిక్కులు చేస్తున్నాడ ని ఆరోపించారు అధికారం లో ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని గతంలో ఎం ఎల్ ఏ లు,ఎంఎల్సీ లు,ఎంపీలు,సర్పంచులను బీఆర్ ఎస్ లాక్కుంద ని కాంగ్రెస్ సర్పంచులు గెలిస్తే కేటీఆర్ కు కడుపు మంట.వేములవాడ లో నేను ఓడిపోయినా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తానువేములవాడలో ప్రశ్నించే గొంతు గా మారాన నని అన్నారు మొదటి సారి గెలిచినా వేములవాడ లో వందల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాన నని వేములవాడ కు నూలు డిపో తీసుకువచ్చాన ని అన్నారు నా లగ్గం ఇక్కడే అయింది.. వేములవాడ ఆలయాన్ని వంద కోట్లతో అభివృద్ధి చేస్తానని కేసీఆర్ చెప్పాడ ని కాని ఒక్క పైసా కూడా ఇవ్వకుండా రాజన్న కు కేసీఆర్ శఠగోపం పెట్టాడ ని అన్నారు 150 కోట్లు పెట్టి వేములవాడ రాజన్న ఆలయాన్ని పునర్ నిర్మిస్తున్నాం.అని నా లగ్గం కూడా రాజన్న ఆలయంలోనే జరిగింది..ఆ దేవాలయ్న్నని అభివృద్ధి చేయడం నా పూర్వజన్మ సుకృతం అని గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ ను అన్ని రకాలుగా నిర్వీర్యం చేసింది..అయినా 2019 లో 2800 సర్పంచులను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంద ని గుర్తు చేశారు అది మా కాంగ్రెస్ కార్యకర్తల సత్తా.అని వేములవాడల్లో మొదటి సారి గెలిచాడు అని కేటీఆర్ నన్ను హేళన చేసి మాట్లాడుతున్నాడ ని గతంలో కేటీఆర్ 170 ఓట్ల తో గెలిచాడు..అది కూడా ఒక గెలిపేనా అని మేం మాట్లాడాలా..? గత అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్లలో కేటీఆర్ కు 62 వేల మెజార్టీ తగ్గింది.. ఆ ఓట్లు అన్ని ఎక్కడికి పోయాయి..? కేటీఆర్ మతి లేకుండా మాట్లాడుతున్నాడ ని విమర్శించారు కవిత బీఆర్ఎస్ ఎమ్మెల్యే భూ కబ్జా ల గురించి మాట్లాడుతోంది.. ఆమె ప్రశ్నలకు కేటీఆర్ సమాధానం చెప్పాల ని అన్నారు 10 ఏళ్ల లో అవినీతి సంపాదన పంపకాల్లో తేడా వల్లనే కల్వకుంట్ల కుటుంబంలో గొడవలు అని ప్రజలు అంటున్నార ని బీఆర్ఎస్ అవినీతిపైన ఆధారాలను కవిత న్యాయస్థానాలకు సమర్పించాల ని అన్నారు తెలంగాణ బీఆర్ ఎస్ పని అయిపోయింద ని తెలంగాణ ప్రజలతో పేగు బంధం తెగిపోయింద ని వచ్చే ఎన్నికలలో మళ్లీ కాంగ్రెస్ కే అధికారం అని మూడో విడత సర్పంచ్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ దే విజయం కవిత ఉనికి కోసమే మెస్సీ మ్యాచ్ పైన మాట్లాడుతుంద ని మండిపడ్డారు మెస్సీ ఫుట్ బాల్ మ్యాచ్ ప్రైవేటు కార్యక్రమం అని మెస్సీ హైదరాబాద్ కు రావడం తో తెలంగాణ పేరు మారుమోగింద ని కొండగట్టు దేవాలయం భూములు ఎవరు ఆక్రమించినా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.ఒక కారిడార్ లా దేవాలయాలను అభివృద్ధి చేస్తాం అని అన్నారు

## డాక్టర్ రఘు ఘనంగా సన్మానం చేసిన గెలిచిన సర్పంచ్ లు ఉపసర్పంచు లు, వార్డు మెంబర్లు,



కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ డిసెంబర్ 16 మెట్ పల్లి,
కోరుట్ల మండలాల్లో గెలిచిన సర్పంచ్ లు ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, గెలిచే అభ్యర్థులకు మెట్ పల్లి పట్టణ పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి రుద్ర శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుకేందర్ గౌడ్ , భోగ దత్తు హనుమాన్లు తదితరులు పాల్గొన్నారుతదితరులు పాల్గొన్నారు.



# ఇలాంటి వారితో జాగ్రత్తగా ఉండండి

## - రకుల్‌ప్రీత్ సింగ్

తన శరీర మార్పులకు కారణం ప్లాస్టిక్ సర్జరీ అని పేర్కొంటూ ఓ వ్యక్తి పెట్టిన పోస్టుపై నటి రకుల్‌ప్రీత్ సింగ్ స్పందించారు. అతడి వ్యాఖ్యలను ఖండించారు. వైద్యులమని చెప్పుకొనే ఇలాంటివారితో జాగ్రత్తగా ఉండాలంటూ అభిమానులకు విజ్ఞప్తి చేశారు. "వాస్తవాలు తెలుసుకోకుండా కొందరు ప్రజలను తప్పు దారి పట్టిస్తున్నారు. ఇది భయానకం. నేను సంప్రదాయ వైద్యంతో పాటు ఆధునిక చికిత్సలనూ నమ్ముతా. ఒకవేళ ఎవరైనా ఇలాంటి సర్జరీలు చేయించుకున్నా నేను తప్పు పట్టను. కానీ, కష్టపడి వ్యాయామం చేసినా బరువు తగ్గొచ్చనే విషయాన్నీ దృష్టిలో పెట్టుకోవాలి" అని పేర్కొన్నారు.ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు రకుల్ ముఖం పూర్తిగా మారిపోయిందని, అందుకు కారణం ప్లాస్టిక్ సర్జరీ అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరు వీడియో పోస్టు చేశారు. ఆమె ఎన్ని వ్యాయామాలు చేసినా ఫలితం లేకపోవడంతో చివరకు సర్జరీ చేయించుకున్నారని అందులో పేర్కొన్నారు. నోరా ఫతేహి, జాక్వెలిన్ ఊర్వశీ రౌతేలా, అనన్యాపాండే తదితర హీరోయిన్లు సర్జరీలు చేయించుకున్నట్లు పేర్కొన్న వీడియోలు ఆ ఖాతాలో ఉండడం గమనార్హం.

# రణ్‌వీర్ సింగ్ ఇమిటేషన్ ఇబ్బందిపెట్టింది: రిషబ్‌శెట్టి



'కాంతార' లోని ఓ సీన్‌ను బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ ఇమిటేట్ చేయడం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. దానిపై ఆ సినిమా దర్శకుడు, నటుడు రిషబ్‌శెట్టి తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. "రణ్‌వీర్ అలా చేయడం నాకు ఇబ్బందిగా అనిపించింది. దైవిక అంశాలతో రూపొందిన సినిమా అది. దానితో మాకు (కన్నడ ప్రజలు) ఎమోషనల్ కనెక్షన్ ఉంది. అందుకే నేను ఎక్కడికెళ్లినా.. ఈ సినిమాలోని సన్నివేశాలను వేదికలపై హాస్యాస్పదంగా ఇమిటేట్ చేయొద్దని చెబుతుంటా" అని అన్నారు.

కొన్నిరోజుల క్రితం గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి) వేడుకల్లో.. కాంతారలోని ఓ సీన్‌ను కామెడీగా అనుకరించారు రణ్‌వీర్. అలా చేయడంపై కన్నడిగులు ఆగ్రహం వ్యక్తంచేశారు. తర్వాత దీనిపై స్పందించిన రణ్‌వీర్ సారీ చెప్పారు. "రిషబ్ చాలా బాగా చేశారని చెప్పడం కోసం నేను అలా నటించాను. ఆ సన్నివేశాల్లో నటించడం ఎంత కష్టమో నాకు తెలుసు. ఎంతో కష్టమైన సన్నివేశాల్లోనూ అద్భుతంగా చేయగలరు కాబట్టే ఆయనంటే నాకు చాలా ఇష్టం. మన దేశంలోని అన్ని సంప్రదాయాల మీద నాకు గౌరవం ఉంది. నా వ్యాఖ్యలు ఎవరినైనా బాధ పెట్టి ఉంటే క్షమించండి" అంటూ పోస్టు పెట్టారు.

# 'ఓజీ' దర్శకుడికి పవన్ కల్యాణ్ అదిరే గిఫ్ట్




'ఓజీ' దర్శకుడు సుజీత్ కు పవన్ కల్యాణ్ అదిరిపోయే బహుమతి ఇచ్చారు. ల్యాండ్ రోవర్ డిఫెండర్ కారును కానుకగా అందజేశారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటూ సుజీత్ ఆనందం వ్యక్తంచేశారు. "బాల్యం నుంచి పవన్ అభిమానిని అయిన నేను ఇప్పుడు ఆయన్నుంచి గిఫ్ట్ అందుకున్నా. నాకు మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది. నా ఓజీ పవన్ కల్యాణ్ ప్రేమ, ప్రోత్సాహం మరువలేనివి. ఎప్పటికీ ఆయనకు రుణపడి ఉంటా" అని పేర్కొన్నారు. ఈ కారు ధర రూ.కోటికి పైగానే ఉంటుందని తెలుస్తోంది.

పవన్‌తో దిగిన ఫొటోలను సుజీత్ పంచుకున్నారు. ప్రస్తుతం ఇవి నెట్టింట వైరల్‌గా మారాయి. ముఖ్యంగా పవన్ కొత్త లుక్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కొత్త సినిమా కోసమే పవన్ హెయిర్‌స్టైల్ మార్చారని సమాచారం. 'ఓజీ'తో పవన్‌- సుజీత్ క్రేజీ కాంబినేషన్ అనిపించుకున్న సంగతి తెలిసిందే. కొంతకాలంగా అభిమానులు తెరపై పవన్‌ను ఎలా చూడాలనుకున్నారో అదేస్థాయిలో చూపించి మెప్పించారు సుజీత్. సెప్టెంబరులో థియేటర్లలో సందడి చేసిన ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతోంది. 'ఓజీ' ప్రీక్వెల్, సీక్వెల్ తెరకెక్కించే ఆలోచన ఉన్నట్లు సుజీత్ ఓ సందర్భంలో తెలిపారు. 'ఓజీ' విడుదలకు ముందే నాని హీరోగా ఓ సినిమాని ప్రకటించిన సుజీత్.. ప్రస్తుతం ఆ మూవీ పనులతో బిజీగా ఉన్నారు. 'ఉస్తాద్ భగత్‌సింగ్' (%ఖఝ్ఘుఽ దీష్ఘుస్త్రఫ్ ాఅఆఅస్త్రష్ట్ర%)తో మరోసారి ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమవుతున్నారు పవన్ కల్యాణ్. మరో మూవీ కోసమే ఆయన లుక్ మార్చినట్లు తెలిసింది.

# టీజర్ సిద్ధం

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రవికిరణ్ కోల దర్శకత్వంలో 'రౌడీ జనార్దన్' పేరుతో ఓ చిత్రం రూపొందుతోంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. కీర్తి సురేశ్ కథానాయిక. ఈ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న సంగతి తెలిసిందే. ఈనెల 18న దిల్‌రాజు పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే దీనికి సంబంధించి విజయ్ డబ్బింగ్ పూర్తి చేసినట్లు తెలిసింది. ఇది కోనసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోంది. దీంట్లో ఓ అందమైన ప్రేమకథ మిళితమై ఉంటుంది. విజయ్ ఈ సినిమాలో మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో అలరించనున్నారు.



# నేను ఎవరినీ పెళ్లి చేసుకోలేదు..


## - మెహరీన్

తన పెళ్లంటూ ఆర్టికల్ రాసిన ఓ మీడియా సంస్థపై నటి మెహరీన్ అసహనం వ్యక్తంచేశారు. గత రెండేళ్లుగా ఇలాంటి వ్యవహారాలపై మౌనంగా ఉన్నా, ఇప్పుడు మాట్లాడక తప్పడం లేదన్నారు. "ఓ వ్యక్తిని నేను పెళ్లి చేసుకున్నట్లు వార్త రాశారు. అతడితో నాకు పరిచయం కూడా లేదు. నేను ఎవరినీ వివాహం చేసుకోలేదు. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు ప్రపంచానికి చెబుతా. నన్ను నమ్మండి" అని పేర్కొన్నారు. తన పెళ్లి గురించి వదంతులు వ్యాప్తి చేయొద్దని కోరారు.హరియాణాకు చెందిన భవ్యా బిష్ణోయ్‌తో మెహరీన్ నిశ్చితార్థం జరిగినా అనివార్య కారణాల వల్ల పెళ్లి రద్దు అయింది. 2022లో వచ్చిన 'ఎఫ్ 3' తర్వాత ఆమె నటించిన తెలుగు సినిమా 'స్పార్క్'. కోలీవుడ్‌లోనూ ఒక్క సినిమాలోనే (ఇంద్ర) నటించారు. ప్రస్తుతం కన్నడలో ఓ చిత్రం చేస్తున్నారు. కెరీర్‌లో గ్యాప్‌పై ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. గ్యాప్ కావాలని తీసుకోలేదని, 'ఎఫ్ 3' తర్వాత చేసిన 'సుల్తాన్ ఆఫ్ దిల్లీ' వెబ్‌సిరీస్ కోసం ఎక్కువ సమయం కేటాయించానని తెలిపారు.



# రణ్‌వీర్ సింగ్ 'ప్రలే? '

'ధురంధర్' సినిమా విజయంతో ఈ ఏడాదికి ఉత్సాహంగా సెండాఫ్ చెప్పేశారు బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్. ఇప్పుడాయన మరిన్ని వైవిధ్యమైన ప్రాజెక్టులతో 2026కి స్వాగతం పలకడానికి సిద్ధమవుతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో 'ప్రలే' అనే చిత్రంలో నటిస్తున్నట్లు సమాచారం. దీనికి జై మెహతా దర్శకత్వం వహించనున్నారట. "పోస్ట్ అపోకలిప్టిక్ జాంబీ థ్రిల్లర్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. రణ్‌వీర్ 'డాన్ 3' షూటింగ్‌ను పూర్తి చేసిన తర్వాత వచ్చే ఏడాది ప్రథమార్ధంలో సెట్స్‌పైకి వెళ్తుందీ చిత్రం. సామాజిక పతనం, భావోద్వేగ విచ్ఛిన్నం, సందిగ్ధత లాంటి లోతైన ఇతివృత్తాల చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది. ఇందులో మనుగడ కోసం పోరాడే వ్యక్తిగా రణ్‌వీర్ పాత్ర ఉండనుంది. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంద"ని రణ్‌వీర్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.



## నాగేంద్రమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించిన కేశవరెడ్డి



**జనసముద్రంన్యూస్,మాచర్ల టౌన్, డిసెంబర్ 16:**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని పిడబ్ల్యూడి కాలనీ కి చెందిన బొప్పన నాగేంద్రమ్మ మంగళవారం రాత్రి జరిగిన కారు ప్రమాదం లో మరణించిన సంగతి తెలుసుకున్న మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు యొనుముల కేశవరెడ్డి బొప్పన నాగేంద్రమ్మ ( మని )పార్దివదేహానికి నివాళులు అర్పించి నాగేంద్రమ్మ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నేడు మాచర్ల ఆర్టీసీ డిఎం తో జరుగనున్న డయల్ యువర్ డిఎం కార్యక్రమం



**జనసముద్రంన్యూస్ , మాచర్ల , డిసెంబర్ 16**
నేడు అనగా 17-12-25 బుధవారం పల్నాడు జిల్లా లోని మాచర్ల ఆర్టీసీ డిపో నందు దయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించబడును. కావున మాచర్ల , చుట్టుప్రక్కల ఉన్న పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు మరియు ప్రయాణికులు వారి గ్రామాలకు సంబంధించిన బస్సుల విషయంలో సమస్యలు, సూచనలు మరియు సలహాలు 9959225432 నంబర్ కు ఫోన్ చేసి తెలిజేయవలసినదిగా డిపో మేనేజర్ కోరుచున్నారు. ఈ కార్యక్రమం 17-12-25 తేదీ ఉదయం 11గం.ల నుండి 12గం.ల వరకు జరుగుతుందని మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి తెలియజేశారు.

## ఒంటిమిట్ట-సిద్ధవటం మండలాలను కడపలోనే కొనసాగించాలి

**- అన్నమయ్య జిల్లాలో కొనసాగించే పక్షంలో రాజంపేట జిల్లా కేంద్రం చేయాలి**
**11వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు**




**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ డిసెంబర్ 16:**
ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 11వ రోజుకు చేరుకున్నాయి.
ఈ దీక్షల్లో నర్వకాటిపల్లి, గంగ పేరూరు పంచాయతీలకు చెందిన వరికుంట్ల యానాదయ్య, ఏ. వీరయ్య, బి. నాగరాజు, నరసింహులు, మామిడి మురళి, చరణ్, సురేష్, కొండయ్య తదితరులు ఉద్యమానికి తమ మద్దతు తెలిపుతూ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పొట్టేటి రాజారెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా తీసుకునే పరిపాలనా నిర్ణయాలను సహించబోమని స్పష్టం చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రామదాసు, బొబ్బిలి రాయుడు, పాటూరు గంగిరెడ్డి, రోశయ్య , కట్టా సుబ్బరాయుడు,పొట్టేటి రాజారెడ్డి, ఎమ్మెస్ వెంకట్ రెడ్డి, ఎం.వెంకటరెడ్డి,కత్తి చంద్ర , అజ్మతుల్లా సుబ్బరామయ్య, వెంకటేశు ,తదితర నాయకులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రిలే నిరాహార దీక్షలకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఒంటిమిట్ట-సిద్ధవటం మండలాల ప్రజల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం గౌరవించి తక్షణమే నిర్ణయం తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని వివాహ ఆహ్వానం పలికిన దేశం నాయకులు ఒంటిమిట్ట,





**జనసముద్రం న్యూస్, డిసెంబర్ 16:**
రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మంగళవారం కడప ఎయిర్పోర్ట్ లో రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య ఆధ్వర్యంలో ఒంటిమిట్ట మండల దేశం నాయకులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఈనెల 24న తిరుమలలో జరుగుతున్న మండల యువ నాయకులు కె. వినోద్ రెడ్డి వివాహ ఆహ్వాన పత్రికను మంత్రికి అందించి వివాహానికి తప్పక హాజరు కావాల్సిందిగా వినోద్ రెడ్డి అభ్యర్థించడం జరిగింది. తాను తప్పక హాజరు కావడం జరుగుతుందని మంత్రి తెలుపడం జరిగింది. కాగా ఇటీవల జరిగిన ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల సందర్భంగా ఒంటిమిట్ట గ్రామ ప్రజలకు తాను ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తానని మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాజీ డైరెక్టర్ కోమరా వెంకట నరసయ్య కు తెలుపడం జరిగింది. మంత్రిని కలిసిన వారిలో యువ నాయకులు వినోద్ రెడ్డి గంగ పేరూరు కృష్ణారెడ్డి, గుర్రంకొండ శ్రీనివాసులు, కల్లా ఎల్లయ్య మండపం పల్లి భాస్కర్ రెడ్డి, ఒంటిమిట్ట మండల తెలుగు యువత నాయకుడు మఠం రాజు తదితరులు ఉన్నారు.

## కెజిబివి పాఠశాల తనిఖీ.





**పుల్లల చెరువు,డిసెంబర్ 17 జన సముద్రం న్యూస్.**
మండలకేంద్రమైన పుల్లల చెరువులోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ను సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ అనిల్ కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాల తనిఖీలో భాగంగా పాఠశాల రికార్డులు, ఎండిఎం మెనూ,విద్యార్థుల వర్క్ బుక్స్, విద్యార్థుల సామర్థ్యాలని పరిశీలించారు. పరిశీలన అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వంద రోజుల యాక్షన్ ప్లాన్ ఎలా జరుగుతుందో తెలుసుకున్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎంఈవో ఇందిరా ప్రసాద్,పాఠశాల ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాశవాని,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పశువుల హాస్టల్ కు స్థల సేకరణ




**పుల్లల చెరువు,డిసెంబర్ 17 జనసముద్రం న్యూస్.**
మండలంలోని మల్లపాలెం గ్రామంలో పశువుల హాస్టల్ కు అధికారులు, టిడిపి నాయకులు మంగళవారం స్థలాన్ని సేకరించారు.బర్రెలు,ఆవుల కోసం హాస్టల్ కు రెండు ఎకరాల స్థలాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు.ఈ హాస్టల్ నిర్మాణానికి 10 లక్షల నిధులు మంజూరైనట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వరరావు,మండల పరిషత్ ఏవో మరియదాసు,పశు వైద్యాధికారి నాగుల్ మీరా,ఉపాధి హామీ ఏపీవో .మోషే,సర్వేయర్,టిడిపి సీనియర్ నాయకులు శనగా.నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం విజయవంతంగా ముగింపు

**జనసముద్రం న్యూస్ ,**
**పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 16**
ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్, నాగార్జునసాగర్ ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన బ్రహ్మానందపురం తండాలో నిర్వహించిన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరం 2025 డిసెంబర్ 10 నుండి 16 వరకు కొనసాగింది.
ఈ ప్రత్యేక శిబిరంలో కళాశాల నుండి ఎంపికైన 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చురుకుగా పాల్గొని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ పరిసరాల శుభ్రత, రహదారుల శుభ్రపరిచే కార్యక్రమాలు, అడవిని తొలగించి క్రీడా మైదానంఏర్పాటువంటికార్యక్రమాలనువిజయవంతం గా నిర్వహించారు. అలాగే గ్రామస్తుల అభ్యర్థన మేరకు సేవాలాల్ మహారాజ్ సంప్రదాయ ఆలయ పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమంను చేపట్టారు.
సామాజిక అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మద్యం నియంత్రణ, స్వచ్ఛత, ఆరోగ్యం, మహిళా సాధికారత అంశాలపై స్కిట్లు, ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.
ప్రతిరోజూ సాయంత్రం గ్రామస్తులతో కలిసి జరిగిన కార్యక్రమాలు శిబిరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.
ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ దివ్యతేజమూర్తి మాట్లాడుతూ,



"ఎంపికైన 50 మంది వాలంటీర్లు గ్రామీణాభివృద్ధికి అంకితభావంతో పనిచేయడం అభినందనీయం. ఇలాంటి శిబిరాలు విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయి" అని తెలిపారు.
అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. షేక్ మొహమ్మద్ భాష మాట్లాడుతూ
"ఈ శిబిరం ద్వారా వాలంటీర్లలో క్రమశిక్షణ, ంనాయకత్వ లక్షణాలు, సమాజ పట్ల బాధ్యత మరింత పెరిగాయి. గ్రామస్తుల సంపూర్ణ సహకారం వల్ల శిబిరం విజయవంతమైంది" అని పేర్కొన్నారు.
ముగింపు సభలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. నయీమ్ బాను మాట్లాడుతూ,
సమాజ సేవ ద్వారా విద్యార్థులు ఉత్తమ పౌరులుగా రూపుదిద్దుకుంటారని, ఎన్ఎస్ఎస్ శిబిరాలు ఆ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. తండా ప్రజలు, పెద్దలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.
గ్రామస్తులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలను ప్రశంసిస్తూ, ఈ శిబిరం గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడిందని తెలిపారు.
శిబిరం విజయవంతానికి కృషి చేసిన 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కోఆర్డినేటర్, ప్రోగ్రాం ఆఫీసర్, అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.
ఈ ముగింపు కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, అలాగే బ్రహ్మానందం తండా స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై శిబిరాన్ని విజయవంతం చేశారు.
ఈసందర్భంగాకళాశాల యాజమాన్యం, గ్రామస్తులు మరియు వాలంటీర్లు కలిసి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎస్కే. మహమ్మద్ బాషా గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శిబిరం ప్రారంభం నుంచి ముగింపు వరకు ఆయన అంకితభావంతో చేసిన సేవలు, సమర్థమైన మార్గనిర్దేశం, నిరంతర పర్యవేక్షణ వల్లే ఈ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఎంతో విజయవంతంగా నిర్వహించగలిగామని ప్రశంసించారు.
ఈ కార్యక్రమంలో పశు వేముల పంచాయతీ సెక్రెటరీ శివ కోటేశ్వరరావు, బ్రహ్మానందపురం మాజీ సర్పంచ్ పాండు నాయక్, మళ్లీ నాయక్, ఏటిపి విజయ్ కుమార్ డిప్యూటీ వార్డెన్ సతీష్ కుమార్ సీనియర్ అధ్యాపకులు బ్రహ్మానందపురం తండా వాసులు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## పెరికీడు శివాలయం వద్ద పునరుద్ధరణ: కొత్త మోటార్ ఏర్పాటుతో నీటి కష్టాలు తీరాయి

**పెరికీడు: జనసముద్రం ప్రతినిధి సురేష్**
పెరికీడు గ్రామ శివాలయం వద్ద బోర్ మోటార్ కాలిపోవడం వల్ల గత కొన్ని రోజులుగా ఆలయానికి, పరిసర ప్రాంతాల వారికి నీటి సరఫరాలో ఏర్పడిన అంతరాయం ఈ రోజుతో తొలగిపోయింది. గ్రామ పెద్దలు మరియు దాతల సహకారంతో తక్షణమే కొత్త బోర్ మోటార్‌ను ఏర్పాటు చేసి, నీటి సరఫరాను పునరుద్ధరించడం జరిగింది.
సమస్య-పరిష్కారం:
శివాలయం ఆవరణలో ఉన్న బోర్ మోటార్ ఇటీవల సాంకేతిక లోపం కారణంగా కాలిపోవడంతో ఆలయానికి వచ్చే భక్తులు, పూజ కార్యక్రమాలు నిర్వహించే అర్చకులు, చుట్టుపక్కల నివాసితులు తాగునీరు, ఇతర అవసరాల కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనిని దృష్టిలో ఉంచుకుని,



గ్రామ పంచాయతీ సభ్యులు మరియు ఆలయ కమిటీ చొరవ తీసుకొని, విరాళాల ద్వారా నిధులు సేకరించారు.
ఈ రోజు ఉదయం యుద్ధ ప్రాతిపదికన పాత మోటార్ స్థానంలో కొత్త శక్తివంతమైన మోటార్‌ను ఏర్పాటు చేశారు. పనులు పూర్తయిన వెంటనే ట్రయల్ రన్ నిర్వహించి, విజయవంతంగా నీటి సరఫరా ప్రారంభించారు.
ప్రభావం:
నీటి సరఫరా పునరుద్ధరించబడటంతో, ఆలయంలో నిత్య పూజలు, అభిషేకాలు ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగుతాయని అర్చకులు తెలిపారు. గ్రామ ప్రజలు సైతం తమ నీటి అవసరాలు తీరాయని సంతోషం వ్యక్తం చేశారు. కష్ట సమయంలో తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించిన దాతలకు, పంచాయతీ సభ్యులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పండించినపంటలకు గిట్టుబాటుధర అందించి రైతులను అదుకోవాలి

**కుందుర్పి డిసెంబర్ 16,జనసముద్రం న్యూస్:**
మండల కేంద్రంలోని కుందుర్పి గ్రామంలోసీపీఐ రైతుసంఘము కౌలు రైతు సంఘం అద్వర్యములో కుందుర్పి మండల డిప్యూటీ తహశీల్దార్ కు వినత పత్రం ఇవ్వడం జరిగింది కార్యక్రమం లో సి.పి.ఐ సీనియర్ నాయకులు బి కే గోపాల్ సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి సెట్టూరు నరసింహులు నియోజకవర్గ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ఆధ్వర్యములో ఈ సంధర్భంగా సీపీఐ నియోజకవర్గంసహాయ కార్యదర్శి సెట్టూరునరసింహులుమాట్లాడుతూ కుందుర్పి మండలవ్యాప్తంగా పత్తి,వేరుశనగ, మొక్కజోన్న అనేకరకమైన పంటలుసాగు చేయడముజరిగింది పంటకాలముపూర్తీ అయికోతలు జరుగుతున్నాయికాని గిట్టుబాటుధరఅయితే రైతులకుఅందించడములేదు, వేరుశనగ35 వేలు నుండి40వేలువరకుపెట్టుబడిపెడితే కేవలము ఎకరాకురెండు,మూడుబస్తాలుదిగుబడివస్తే అదికూడ క్వింటావేరుశనగధర5వేలునుండి 6వేలు అడుగుతున్నారు
మొక్కజొన్న పంట ఎకరాకి పెట్టుబడి 35,000 రూపాయలుసాగుఖర్చులుఅవుతున్నాయి నెల కిందట 2300రూ" ఉన్న మొక్కజొన్న క్వింటా ధర





ఈరోజు1700కురావడంవలనరైతులునష్టపోతున్నారుఅధరకూడరెండునెలలుఅప్పుగారైతులనుండిప్రయివేటువ్యాపారస్తులు కోనుగోలుచేస్తున్నారు
మరోసమస్య అమాంతంగా రేట్లుతగ్గిస్తున్నారు అందుకోసం క్వింటా మొక్కజొన్నలను 2,500రూ" తోప్రభుత్వమే కొనుగోలు చేయాలి మరియు వేరుశనగ రైతుల పరిస్థితి కూడా చాలా దుర్భరంగా ఉంది వేరుశనగ క్వింటా బస్తా 10,000రూ"తో కొనుగోలు చేయాలి అప్పుడే రైతులకు గిట్టుబాటు ధర దక్కుతుంది సాగుఖర్చులు అధికమై దిక్కుతోచకరైతులు అప్పుల పాలై ఆత్మహత్యల చేసుకుంటున్నారుఇప్పటికైనాకేంద్రరాష్ట్రప్రభుత్వాలు తక్షణమే స్పందించి పత్తి క్వింటా ధరను 12వేల రూపాయలతో కొనుగోలు చేయాలి రైతులు ఖరీఫ్ లో పండించిన పంటలకు ప్రభుత్వముప్రకటించిన మద్దతుధరలకు కనీసము 30శాతముబోనస్ తో ప్రభుత్వమే రైతు సేవా కేంద్రముల ద్వారా గిట్టుబాటు ధర అందించి కొనుగోలు చేయాలని, ఇప్పటికైనాకేంద్రరాష్ట ప్రభుత్వాలురైతులుఅన్ని విధాలుగా రైతులను ఆదుకోవాలని సీ.పీ.ఐ ఆంధ్రప్రధేశ్ రైతుసంఘము కౌలు రైతు సంఘంద్వారా డిమాండ్ చేస్తున్నాము.
ఈ కార్యక్రమములో సీపీఐ సెట్టూరు మండల కార్యదర్శి తిమ్మరాయుడు రైతు సంఘం మండల కార్యదర్శి నాగభూషణ, వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు బిస్లప్ప వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ప్రకాష్, మహిళా సమైక్యరాలు పాల్గొన్నారు కవితమ్మ, నాగరాజు.తధితరులు పాల్గొన్నారు

## చిన్నపిల్లలపై లైంగిక దాడులు చేస్తే కఠిన చర్యలు -సిఐ నరసింహారావు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,డిసెంబర్16:**
ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ అరుణజ్యోతి ఆధ్వర్యంలో మంగళవారం చిన్నపిల్లల మీద జరిగే లైంగికదాడులమీద శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇందులో రిమ్స్ జి జి హెచ్ మానసిక ఆరోగ్య వైద్యశాల నుండి వచ్చిన డాక్టర్ ఎల్ శ్రీవాణి మాట్లాడుతు తల్లిదండ్రులు పిల్లలపట్ల ప్రేమానురాగాలు కలిగి ఉండి తరచూ వాళ్ళతో మాట్లాడుతూ వారియొక్క సమస్యలు తెలుసుకొని వారికి తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని,వారి మీద ఏదైనా లైంగిక వేధింపులు జరిగితే ధైర్యంగా ఎదుర్కొని ఆ విషయం తల్లిదండ్రులకు తెలియజేసె విధంగా పిల్లల పెంపకం ఉండాలని తెలియజేశారు.
ముఖ్య అతిథిగా విచ్చేసిన ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు మాట్లాడుతూ
పిల్లల మీద లైంగిక వేధింపులు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు లైంగిక దాడులు చేస్తే 1098 కి పిర్యాదు చెయ్యాలని అలాగే పోక్సో చట్టం గురించి, శక్తి యాప్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. చిన్నపిల్లల మనస్తత్వవేత్త కె.రత్నమాల మాట్లాడుతూ పిల్లల



మనస్తత్వం ఎలా ఉంటుంది,అందుకు అనుగుణంగా పెద్దలు ఎలా నడుచుకోవాలో సవివరంగా తెలియజేశారు. ఇందులో ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పిహెచ్ఎన్ వెంకసుబ్బమ్మ , సూపర్ వైజర్ జి.భాస్కర్ రెడ్డి, ఎంపీహెచ్ఏ(ఎం) వెంకటసుబ్బయ్య, సి హెచ్ ఓలు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# కూటమి పాలనలోనే సంక్షేమం,అభివృద్ధి: టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.దారు నాయక్




**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 16:** కూటమి పాలనలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం లో సంక్షేమం అభివృద్ధి పరుగులు పెడుతోందని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.దారు నాయక్ అన్నారు.సోమవారం రాత్రి విజయపురి సౌత్ లోని శ్రీ మాతాజగదాంబ,సేవాలాల్మహారాజ్,అభయాంజనేయ స్వామి ఆలయ 3 వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.దారు నాయక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో గిరిజన గ్రామాల్లో మౌళిక సౌకర్యాలను కల్పిస్తూ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన సేవాలాల్ మహరాజ్ జట్టుకు రూ.8 వేల నగదు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో విజయపురి సౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి,ఆడెపు కోటయ్య,మైలపల్లి అప్పలరాజు,మస్తాన్,మేఘావత్ చంద్రు నాయక్,కమిటీ సభ్యులు పాత్లావత్ రాంచంద్ నాయక్,హతీరాంనాయక్,కొందండరామ నాయక్,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పంటల బీమా అవగాహన

**అర్ధవీడు డిసెంబర్ 16 (జన సముద్రం న్యూస్)**



అర్ధవీడు మండలంలోని నాగులవరం, కాకర్ల గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి జి. శివగంగ ప్రసాద్ మాట్లాడుతూ 2025–26 సంవత్సరానికి సంబంధించిన రబీ సీజన్ పంటల బీమా వివరాలను రైతులకు వివరించారు.

రబీ సీజన్‌కు సంబంధించి మొత్తం ఆరు రకాల పంటలకు బీమా సౌకర్యం ఉందని తెలిపారు. ఒక ఎకరానికి శనగకు రూ.368, వరికి రూ.215, జొన్నకు రూ.59, మొక్కజొన్నకు రూ.105, మినుములకు రూ.103, పండు మిరపకు రూ.523 చొప్పున రైతులు బీమాప్రీమియంచెల్లించవలసిఉంటుందని వెల్లడించారు. ఈనెల 31వ తేదీ అనగా డిసెంబర్ 31లోపు ఐసీఐసీఐ లాంబార్డ్ సంస్థ పేరు మీద మీ సేవ కేంద్రాలలో బీమా ప్రీమియం చెల్లించి సంబంధిత రసీదులు తప్పనిసరిగా తీసుకోవాలని రైతులకు సూచించారు. పంటలకు సంభవించే నష్టాల సమయంలో బీమా రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో వీఏఏలు బాల వెంకటేశ్వర్లు, ఉమర్ పాల్గొనగా, పెద్ద సంఖ్యలో గ్రామ రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజా సమస్యలపై .అధికారుల సమీక్ష సమావేశం



**రామాపురం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 16**

అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురం ఎమ్మార్వో ఆఫీస్ నందు ఈరోజు జరిగిన సమావేశంలో మండల తాసిల్దార్ మరియు మండల ఎంపీడీవో మరియు మండల ఎస్ఐ సమీక్ష నిర్వహించారు. కొత్తగా వచ్చిన ఎస్ఐ ని గౌరవ ప్రదంగా తాసిల్దార్ . ఎస్ఐ ని స్వాగతిస్తూ . సత్కరించబడినది

కార్యక్రమంలో మండల తాసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను రెవెన్యూ పోలీస్ డిపార్ట్మెంట్ కలిసి . సమన్వయంగా రైతుల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేయాలని ఆయన కోరారు

ఎండిఓ మాట్లాడుతూ. సచివాలయం సిబ్బంది విధులకు సక్రమంగాహాజరుకావాలని మరియు ప్రతిరోజు ఉదయం సాయంత్రం. బయోమెట్రి క్ వేయవలెనని ఆయన అన్నారు

ఎస్ఐ మాట్లాడుతూ. భూ వివాదాలు సమస్యలను సమిష్టిగా కలిసి రెవెన్యూ మరియు పోలీస్ డిపార్ట్మెంట్ కలిసి పరిష్కరించాలని కోరారు

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకటేశ్వర్లు ఎంపీడీవో జాషువా ఎస్ఐ శివకుమార్ . డిటి కృపావతి . ఎమ్మారై. సమద్ ఖాన్ మరియు మండల సిబ్బంది. వీఆర్వోలు పాల్గొన్నారు

# చిర్ల సుబ్బారెడ్డి నీ పరామర్శించిన యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్, పోలి రెడ్డి సుబ్బారెడ్డి

**లక్కిరెడ్డి పల్లె జనసముద్రం న్యూస్ డిసెంబర్ 16**



లక్కిరెడ్డి పల్లె మండలం పెద్దపల్లె కు చెందిన జె కే టైలర్ అన్న చిర్ల సుబ్బారెడ్డి అనారోగ్యం తో బాధ పడుతున్న విషయం తెలిసి వారి స్వగృహం వెళ్ళి పరామర్శించి త్వరలోనే పూర్తి స్థాయిలో సంపూర్ణ ఆరోగ్యం తో కోలుకోవాలని ఆకాంక్షించారు కార్యకర్తలు సమస్యల్లో ఉంటే పార్టీ అండగా ఉంటుందని తెలిపారు

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనారిటీ సెల్ జనరల్ సెక్రెటరీ ఆరిఫ్, బీజేపీ నాయకులు వెంకట్రామ రాజు, హాస్పిటల్ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి ,మాజీ ఎంపిటిసి రాజేంద్ర రెడ్డి,దండే శ్రీనివాసులు,రామకృష్ణ ,వేడుక శ్రీను,గురుమూర్తి, మాజిడీలర్ రామయ్య ,అశోక్ ,వై స్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు

# ఆటో డ్రైవర్లకు రామాపురం ఎస్ఐ శివకుమార్ కౌన్సిలింగ్



**రామాపురం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 16**

అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురం లో ఈరోజు జరిగినటువంటి ఆటో డ్రైవర్ల కౌన్సిలింగ్. జరిగినదిఈ కార్యక్రమంలో రామాపురం ఎస్సై. శివకుమార్ మాట్లాడుతూ ఎవరైనా ఆటో వారు ఎక్కువ మంది ప్యాసింజర్లను ఎక్కించుకొని ప్రజలను ఇబ్బందులు గురి చేయడం గాని ఆటోలకు. రికార్డ్స్. మరియు డ్రైవింగ్ లైసెన్స్ లు పరిశీలించడం జరిగినది ఆటోపై పీసీ నెంబర్లు లేనివారు తక్షణమే పోలీస్ స్టేషన్కు వచ్చి పిసి నెంబర్లు తీసుకోవాల్సిన తగు సూచనలు ఇవ్వడం జరిగినది

ఈ కార్యక్రమంలో రామాపురం ఎస్ఐ. కే బి శివకుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# వెంకట్ రెడ్డి, శ్యామల దమ్ముంటే మాచర్ల నియోజకవర్గానికి రండి.. .వచ్చి వాస్తవాలు తెలుసుకోండి... కొమెర దుర్గారావు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 16**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరెడ్డి మరియు శ్యామల మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గురించి సోషల్ మీడియా లో తప్పుడుగా వ్యాఖ్యానించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు ఖండిస్తూ.. పిన్ని బ్రదర్స్ చేసిన అరాచకాలు, దౌర్జన్యాలను చూపిస్తూ, వారికి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు.

# పూర్వ విద్యార్థినైన నాకు.. కళాశాలతో ఎనలేని అనుబంధం: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**- ఘనంగా ప్రారంభమైన ఏఎన్ఆర్ కళాశాల వజ్రోత్సవ వేడుకలు**
**- తొలి రోజు జరిగిన రైతు సదస్సులు పాల్గొన్న ఎమ్మెల్యే రాము...**
**- కళాశాల ఆవిర్భావానికి కారణమైన రైతులకు ప్రయోజనకరంగా... రైతు సదస్సు నిర్వహించడం అభినందనీయం: ఎమ్మెల్యే రాము**
**- రైతాంగ శ్రేయస్సుకు శాస్త్రవేత్తలు నిర్వహించే... కార్యక్రమాలకు అన్ని విధాలుగా సహకరిస్తా: ఎమ్మెల్యే రాము**
**- ఏఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థునైన తనకు కళాశాలతో ఎనలేని అనుభవం ఉందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. కళాశాల ఆవిర్భావానికి కారణమైన రైతులకు ప్రయోజనకరంగా వజ్రోత్సవ వేడుకల్లో రైతు సదస్సు నిర్వహించడం అభినందనీయం అన్నారు.**







**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. డిసెంబర్.16.** గుడివాడలో ఏఎన్ఆర్ కళాశాల వజ్రోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. 16,17,18 తేదీల్లో మూడు రోజులు పాటు జరగనున్న వేడుకల తొలిరోజు రైతు సదస్సు నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, వ్యవసాయ శాస్త్రవేత్తలకు విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. సదస్సులో భాగంగా రైతులకు ఉపయోగకరంగా వివిధ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

వేడుకల తొలిరోజు రైతు సదస్సులో భాగంగా నిర్వహించిన సభలో

**ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.**

పూర్వ విద్యార్థినైన నాకు కళాశాలతో ఏనలేని అనుబంధం ఉందన్నారు.

చదువు నేర్చుకున్న గురువుల ముందే నేడు స్టేజి మీద నిలబడి మాట్లాడడం గర్వంగా ఉందన్నారు.

ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు నేడు దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని,పూర్వ విద్యార్థులందరిని కలుపుకుంటూ,అందరి భాగస్వామ్యంతో మూడు రోజులు వేడుకలు కలిగించడం సంతోషకరమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. కళాశాల ఆవిర్భావానికి కారణమైన రైతులను గుర్తు పెట్టుకొని,వారికి ప్రయోజనకరంగా రైతు సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. సారవంతమైన నెలలతో... మన ప్రాంతం దేశానికి ధాన్యాగారంగా ఉండేదన్నారు.

ప్రస్తుతం కొన్ని ఒడిదుడుకులు ఉన్న, సీఎం చంద్రబాబు పాలన అంటేనే రైతులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందన్నారు.

నేడు నిర్వహించిన సదస్సును రైతులు సద్వినియోగం చేసుకుంటూ,వరికి ప్రత్యామ్నాయ పంటలు, యాంత్రికరణ పై దృష్టి పెట్టాలన్నారు. రైతాంగానికి మేలు చేసే కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు వచ్చే శాస్త్రవేత్తలకు ఎటువంటి సహాయం కావాలన్నా తాను అందిస్తానన్నారు.భూసారాన్ని పెంచడంతోపాటు లాభసాటి వ్యవసాయంపై రైతాంగం అవగాహన కలిగి ఉండాలన్నారు.

ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్,ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషక్ భారతి కోఆపరేటివ్ లిమిటెడ్ ల డైరెక్టర్లు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు, బూరగడ్డ శ్రీకాంత్, ఏఎన్ఆర్ కళాశాల కమిటీ పెద్దలు, వజ్రోత్సవ వేడుకల కమిటీ పెద్దలు,పెద్ద సంఖ్యలో రైతులు, కళాశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసంద్రోహంగా జనవాణి - ప్రజల అర్జీలకు తక్షణ పరిష్కారానికి ఎమ్మెల్యే చిర్రి ఆదేశాలు

**- జనసంద్రోహంగా జనం వాణి కార్యక్రమం.**
**- ఏజెన్సీ నలుమూలల నుంచి తరలివచ్చి అర్జీలు సమర్పించిన ప్రజలు.**
**- అర్జీలు సత్వర పరిష్కార దిశగా అధికారులకు ఆదేశం.**
**- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.**





**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**

ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం బుట్టాయిగూడెం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన "జనవాణి" కార్యక్రమానికి ఏజెన్సీ ప్రాంత నలుమూలల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలపై అర్జీలు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి, వాటిపై వెంటనే చర్యలు తీసుకునేలా అధికారులను అప్రమత్తం చేశారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే దిశగా అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.

పెన్షన్లు, గృహ నిర్మాణం, రహదారులు, మౌలిక వసతులు తదితర అంశాలపై ప్రజలు పెద్ద సంఖ్యలో అర్జీలు సమర్పించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ప్రజలు సాదర స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో టైగర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్,జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శులు కరాటం సాయి, గడ్డమనగు రవికుమార్, గ్రీనరీ& బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ,జనసేన మండల అధ్యక్షుడు బుచ్చిరాజు,ఐటీడీఏ పీవో రాములు నాయక్,కూటమి నాయకులు మొగపర్తి సోంబాబు,ఐటీ కోఆర్డినేటర్ ఏవి, జీఎస్ఎన్ నాయుడు,సింగంశెట్టి మనోహర్, తీగల గోపాలకృష్ణ, గురజాల వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, గుమ్మడి రమేష్, కే.సూరిబాబు, చిరంజీవి, ఉండుర్తి రాజు, కట్టుపల్లిరాజా,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డి.ఎస్.ఓ. ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం పై అవగాహనా సదస్సు




**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 16**

పల్నాడు జిల్లా సివిల్ సప్లై అధికారి ఆధ్వర్యంలో విద్యార్థులకు, ప్రజలకు సమాచార హక్కు చట్టం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి (డి.ఎస్.ఓ) ఎం.వి.ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్ధి దశ నుండే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, ఏ సమయంలో ఏ చట్టాన్ని వినియోగించాలో తెలిసుండాలని, ప్రతి ఒక్కరూ తప్పకుండా తెలుసుకోవలసిన చట్టాలలో అతిముఖ్యమైనది సమాచార హక్కు చట్టం అని, ఈ చట్టం ద్వారా ఏల ప్రభుత్వ కార్యాలయంలో అయినా మనకు కావలసిన సమాచారం కోరవచ్చు అని తెలిపారు.

ఏ.పి. వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు, పల్నాడు జిల్లా విజలెన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ననుసరించి మనకు కావలసిన సమాచారాన్ని ఏ విధంగా కోరాలి, అర్జీ ఎవరికిఎలా దాఖలు చేయాలి వివరంగా తెలియజేసారు.

ఈసమాచార హక్కు చట్టం వల్ల ప్రభుత్వ కార్యాలయాల్లో జవాబుదారి విధానం పెరిగిందని, ఇది అవినీతి అధికారుల అవినీతి చిట్టా బహిర్గతం చేయుటకు ఉపయోగపడుతుందని, అందుకే దీనిని ప్రజలచేతులలో పాసుపతాస్త్రం అంటారని తెలిపారు.

ఏ.పి.సి.ఆర్.పి.ఎఫ్. పల్నాడు జిల్లా అధ్యక్షులు చేగు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఏ ప్రభుత్వ కార్యాలయంలో అయినా ఈ సమాచార హక్కు చట్టం ద్వారా మనకు కావలసిన సమాచారాన్ని కోరే హక్కు ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏ.పి.సి.ఆర్.పి.ఎఫ్. మస్తాన్ వలి, మహిళా ప్రెసిడెంట్ కృష్ణకుమారి, ఎస్.డి.టి. ఏ.వి.రామకృష్ణ, డి.ఎస్.ఓ. కార్యాలయ సిబ్బంది, ప్రజలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడి వర్కర్స్ కు ప్రభుత్వం అందించే 5జి ఫోన్ లను అధికారులతో కలిసి పంపిణీ చేసిన మంత్రి మండిపల్లి

**రాయచోటి జనసముద్రంన్యూస్ డిసెంబర్ 16**

ఆధునిక ప్రపంచంలో టెక్నాలజీని జోడించాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు పిల్లల భవిష్యత్తును,పిల్లలజీవనప్రమాణాలుమెరుగుపరిచేందు కు అన్ని విభాగాలను కంప్యూటర్ కు అనుసంధానం చేయడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లారాయచోటిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న 2270 మంది అంగన్వాడి కార్యకర్తలకు ప్రభుత్వం మంజూరు చేసిన 5జీ మొబైల్ ఫోన్లు ను అందజేశారు.

**అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ...**




చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో పెనుమార్పులు జరుగుతున్నాయన్నారు. పిల్లల భవిష్యత్తు మొదలయ్యేది అంగన్వాడి కేంద్రాల నుండేనన్నారు. పిల్లలకు, తల్లులకు, గర్భవతులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యమన్నారు. అంగన్వాడీ కేంద్రాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు..

# దీన్నేపాడు పెద్ద చెరువులో చాప పిల్లల పెంపకానికి కృషి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 16**

లక్కిరెడ్డిపల్లి : రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సోదరులు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం అధ్యక్షుడు యనమల మదన్మోహన్ సూచనల మేరకు దీన్నే పాడు పెద్ద చెరువులో మంగళవారం లక్కిరెడ్డిపల్లి సింగల్ విండో ప్రెసిడెంట్ వీరబల్లి లక్ష్మీరాజు, దీన్నే పాడు చెరువు చైర్మన్ మోహన్ రెడ్డి ల ఆర్థిక సాయంతో చాప పిల్లలను గ్రామస్తుల సమక్షంలో వదలడం జరిగింది. గ్రామ ప్రజల కోరిక మేరకు ఈ చాప పిల్లలను వదలడం జరిగింది.

ఈ కార్యక్రమంలో , క్లస్టర్ ఇంచార్జ్ జయరాం, సురేందర్ రాజు ధర్మరాజు, సంజీవరాజు, పీరయ్య, సుబ్బరాజు, ఓబులేసు. అచ్చి రాజు, రాయవరపు సుదర్శన్. గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలుకు అభినందనలు.

# వల్లభాయ్ పటేల్ కు ఘన నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 16**

ది.15-12-2025 అనగా సోమవారం భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 75వ పుణ్య తిథి కారణంగా మాచర్ల పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలోఆయనకునివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్, మాజీ కో- కన్వీనర్ పోకూరు కాశిపతి, మాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి ఏచూరి సురేష్, మాచర్ల పట్టణ ఉపాధ్యక్షులు శివకోటయ్య నాయక్ పాల్గొన్నారు.

# అఖండ 2 సినిమా చూడటం కోసం ఉచితంగా 300 టికెట్లు అందించిన

- విశ్వహిందూ పరిషత్ నాయకులు గణితి అమరయ్య
- సనాతన ధర్మం ధ్యేయం విశ్వహిందూ పరిషత్




**జనసముద్రంన్యూస్, కారంపూడి, డిసెంబర్ 16**

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో వెంకట సాయి ఐమాక్స్ థియేటర్ నందు శ్రీ సత్య సాయి శత జయంతి వేడుకలు, సనాతన ధర్మం కోసం విశ్వహిందూ పరిషత్ నాయకులు గణిత అమరయ్య మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు అఖండ 2 షో కు 300 టికెట్లను ఉచితంగా అందించడం జరిగినది. ఈ సందర్భంగా సత్యసాయి ఆర్గనైజేషన్ నాయకులు కొల్లిపర వెంకట సుబ్బారావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం బాబా వారి జయంతిని ప్రభుత్వపరంగా చేయటంహర్షించవలసిన విషయం అని తెలియజేశారు, విశ్వహిందూ పరిషత్ నాయకులు శెట్టి హనుమంతరావు మాట్లాడుతూ.. సనాతన ధర్మం కోసం ఐక్యంగా ముందుకు నడవాలని కొనియాడారు.

విశ్వహిందూ పరిషత్ నాయకులు భవిరిశెట్టి రామారావు మాట్లాడుతూ.. భారతదేశం అవతరించిందే హిందూ ధర్మం కోసం అని అన్నారు. సత్యసాయి ఆర్గనైజర్ విశ్వహిందూ పరిషత్ నాయకులు గణితి అమరయ్య మాట్లాడుతూ హిందూ ధర్మం కోసం తీసిన అఖండ2 సినిమా అందరూ చూడాలనే సంకల్పంతో మధ్యాహ్నం షో కి ఉచితంగా అందరికీ అవకాశం కల్పించడం జరిగింది. ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు గుండా నాగమల్లేశ్వరి మాట్లాడుతూ అందరూ ఉచితంగా సినిమా చూడటం కోసం టికెట్లను ఓకె చేసిన గణిత అమరయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి ఆర్గనైజేషన్ సభ్యులు తుమ్మేపల్లి నాగేశ్వరావు, షిరిడి సాయి, సత్య సాయి బాల సాయిబాబా దేవస్థానలు పూజారులు, ఆటో అండ్ ఎంప్లాయిస్ ఫైనాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొగ్గారపు శ్రీనివాసరావు, స్టూడియో మేడతి. బజార్, కారంపూడి పట్టణ మహిళలు, పురుషులు, భక్త మహాశయులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ-రోడ్డు సమస్యలకు తక్షణ పరిష్కారం
# స్వయంగా పర్యటించిన కమిషనర్ డి.వి.ఎస్. నారాయణరావు



**మార్కాపురం, డిసెంబర్ 16 (జన సముద్రం న్యూస్)**

మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని 22వ బ్లాక్ కొండపల్లి రోడ్డులో నెలకొన్న డ్రైనేజీ, రోడ్డు సమస్యలపై కమిషనర్ డి.వి.ఎస్. నారాయణరావు వెంటనే స్పందించారు. నిన్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకురాగానే, మంగళవారం ఉదయం 6 గంటలకు స్వయంగా 22వ బ్లాక్‌లో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు.

ఈ సందర్భంగా మున్సిపల్, సచివాలయ సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం వార్డు ప్రజలు మార్కాపురం చెరువుకు వెళ్లే కెనాల్ నుండి నీరు వీధుల్లోకి వస్తోందని తెలియజేయగా, ఇరిగేషన్ డి.ఈ. శ్రీనివాస రెడ్డితో కమిషనర్ ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రస్తుతం మార్కాపురం చెరువు తరువాత బోడపాడు చెరువు కూడా నీటితో నిండిన నేపథ్యంలో, త్వరలో కెనాల్‌కు నీటిని నిలిపివేసి గుల్లకమ్మకు నీటిని మళ్లిస్తామని తెలిపారు. దీంతో ఈ సమస్య కూడా త్వరలో పరిష్కారం అవుతుందని భరోసా ఇచ్చారు.

ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించి పరిష్కారం చూపుతున్న కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పీవీ కృష్ణారావు (బీజేపీ), మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం పేర్కొన్నారు.

# సిపిఐ శత వార్షికోత్సవ సందర్భంగా
## ఈనెల 22వ తేదీన జరిగే అమరవీరుల సభని జయప్రదం చేయండి : సిపిఐ పార్టీ ఏరియా
## కార్యదర్శి కామ్రేడ్ సత్యనారాయణ రాజు పిలుపు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, డిసెంబర్ 16:**

నర్సరావుపేట పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సత్యనారాయణ రాజు మాట్లాడుతూ.. సిపిఐ పార్టీ శత వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 22వ తేదీన సిపిఐ కార్యాలయంలో అమరవీరుల సభ జరుగుతుందని, ఈ సభలో నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని ఆయన అన్నారు. ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు కామ్రేడ్ అక్కినేని వనజ, సిపిఐ జిల్లా కార్యదర్శి సిపిఐ రాష్ట్ర నాయకులు వై. చెంచయ్య, సిపిఐ జిల్లా ఏ మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శులు కాసా రాంబాబు, ఎస్కే హుస్సేన్, ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి భైరవపట్నం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పార్టీ సభ్యులు, సానుభూతిపరులు అందరూ తప్పక పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా మనవి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కే చిన్న జాను సైదా, కోయ శీను, సీనియర్ నాయకులు ఉప్పలపాడు రంగయ్య, కిరణం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవ తీర్మానం



**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ డిసెంబర్ 16**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ ఓబులవారిపల్లి మండలం ప్రపంచ ప్రసిద్ధి చెందిన బేరైటీస్ ముగ్గురాళ్ల గనులు ఉన్న గ్రామం మంగంపేట మంగంపేట ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తూ సుదీర్ఘకాలం ఓబులవారిపల్లె మండలం లోని ఎన్నో ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహించి ఎస్ టి యు స్టేట్ టీచర్స్ యూనియన్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ నూతనంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికై ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులగా పనిచేస్తూ ఎన్నో రకాల సమాజ సేవా కార్యక్రమాలకు వారి వంతు సహకారం అందిస్తూ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం ప్రారంభం నకు అప్పటి రోజులలో 200 మందికి భోజనాలను ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం వారి వంతు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నకు నిత్యవసర సరుకులను అందిస్తూ గొప్ప మానవత్వం చాటుకున్నారు అలాగే ఎంతోమంది పేద విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న యూనిఫామ్ స్టిచ్చింగ్ చార్జి పేద పిల్లల బట్టల కుట్టు కూలీలు అలాగే పేద పిల్లల అవసరాలకు పాదరక్షలు అలాగే పేద పిల్లలకు విద్యా సామాగ్రికి అవసరమయ్యే ఖర్చులను వారి వంతు సహాయముగా జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ వారికి అందిస్తూ సమాజ సేవకు ఒక గుర్తింపు రూపకర్తగా ఓబులవారిపల్లి మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడి గా పనిచేస్తున్న ఆది అని ఒక గుర్తింపు కలిగిన పేరుతో మండలంలో సమాజ సేవా కార్యక్రమాలు కు వారి వంతు సహకారం అందిస్తూ గొప్ప మానవత్వం

చాటుకున్నారు స్టేట్ టీచర్స్ యూనియన్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ ఉపాధ్యాయుడిగా ప్రభుత్వ పాఠశాలలో సేవలు అందిస్తూ ఎంతో మంది పేద విద్యార్థులను ఆదుకుంటూ ఎంతోమంది అనాథ వృద్ధులకు నూతన వస్త్రాలను అందించి గొప్ప దాతృ హృదయం చాటుకున్నారు 2025 సంవత్సరం అసోసియేషన్ సమావేశం డిసెంబర్ నెలతో 2025 సంవత్సరం ముగుస్తున్న సందర్భంగా అసోసియేషన్ సమావేశం ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా/స్టేట్ ప్రెసిడెంట్ గా గడ్డం ఆదినారాయణరెడ్డివారినిఏకగ్రీవంగాఎన్నుకోబడడం తో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం నాయకులు మరియు మెంబర్లు మరియు అసోసియేషన్ సభ్యులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# బాధితుల ఇళ్లకు స్వయంగా వెళ్లి చోరీ రికవరీ సొత్తు అందజేత.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 16 ద్వారకాతిరుమల.**

ఏలూరు జిల్లా పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. చోరీకి గురైన రికవరీ అయిన సొత్తుని పోలీసు అధికారులు స్వయంగా బాధితుల ఇళ్ల వద్దకు తీసుకెళ్లి అందజేశారు.

ద్వారకాతిరుమలలో గతనెల నవంబర్ లో రెండు ఇళ్లల్లో చోరీలు జరిగాయి. రెండు రోజుల క్రితం పోలీసులు దొంగలను పట్టుకుని జిల్లా ఎస్పీ కార్యాలయంలో మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ కేసు కు సంబంధించి ద్వారకా తిరుమలలోని పోలుబోయిన లక్ష్మయ్య అనే వ్యక్తికి 7 కాసుల బంగారు ఆభరణాలను మరియు కనిగొల్ల కాశీ అనే వ్యక్తికి రికవరీ చేసిన రూ.2 లక్షల సొత్తు ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ పరిధిలో రికవరీ చేయబడిన 28 సెల్ఫోన్లు, లను ఆ బాధితులకు భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ యు జె విల్సన్, ద్వారకాతిరుమల ఎస్ .ఐ టి. సుధీర్ బాబు అందచేశారు.

ఈ సందర్భంగా భాదితులు మాట్లాడుతూ రికవరీ సొమ్మును పోలీసులు స్వయంగా ఇళ్లకు వచ్చి అందజేయడం పై హర్షం వ్యక్తం చేసి పోలీసులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సీఐ విల్సన్ మాట్లాడుతూదొంగిలించిన వస్తువులను కొనడం, అమ్మడం, దాచి పెట్టడం చట్టరీత్యా నేరమని ఈవిధమైన నేరాలకు పాల్పడితే మూడేళ్ల వరకు జైలు శిక్షకు గురవుతారని భీమడోలు సిఏ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శివ కిషోర్ ఆదేశాల మేరకు బాధితుల వద్దకే రికవరీ సొమ్మును అందజేసే కార్యక్రమం ద్వారా భీమడోలు పిఎస్ పరిధిలో 28 మొబైల్స్ ఫోన్లను, బంగారు వెండి ఆభరణాలను గ్రామ రెవెన్యూ అధికారులు సమక్షంలో బాధితులకు అందజేశామని బాధితులు సంతోషం వ్యక్తం చేశారని సీఐ తెలిపారు.

# వాతావరణ మార్పులకు అనుగుణంగా ఆహార భద్రత జీవనోపాధిపై రైతులకు అవగాహన కార్యక్రమం




**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ డిసెంబర్ 16**

లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం ఈడిగ పల్లె నందు గల సచివాలయంలో వాతావరణం లో వచ్చే మార్పులకు అనుగుణంగా ఎలాంటి పంటలు పండించాలి, ఆహార భద్రత జీవనోపాధి వాటిపై మద్దిరేవుల, పందిళ్ళపల్లి, అగ్రహారం గ్రామాల రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు స్టేట్ మేనేజర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులందరూ వాతావరణం లో వచ్చే మార్పులకు సమయార్థం కావాలని సూచించారు.

మీ గ్రామాలలో ఉన్నటువంటి పకృతి వనరులను ఉపయోగించుకొని జీవనోపాధి సాగించాలని తెలిపారు అలాగే మీకు ఉపయోగకరంగా ఉన్నటువంటి పకృతి వనరులు ప్రమాదంలో ఉంటే వాటిని గుర్తించి మాకు తెలియజేయాలని సూచించాడు మూడు గ్రామాల రైతులు పాల్గొని వాళ్ల గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను తెలిపారు వంకలలో ఉన్నటువంటి చెక్ డాములు, చెరువు ఆనకట్టలు, ఇంకుడు గుంతలు పాడైపోయినాయని, రోడ్లు సరిగా లేవని, పాత దేవాలయాలు శిథిలావస్థలో ఉన్నాయని అధికారుల దృష్టికి రైతులు తీసుకెళ్లారు ఆయా అధికారుల దృష్టికి మీ సమస్యలు తీసుకెళ్లి పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, చందన, లక్ష్మి,గంగిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, తులసి, మండల రామాంజనేయులు, గంట వెంకటకృష్ణ ముగి వెంకటరమణ, సుబ్బారెడ్డి, రాజు, సుంకర వెంకటరమణ, జానకి ఆంజనేయులు వట్టి కాళ్ల వెంకటరమణ, పకృతి వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయంపై ఎఫ్ఎంటీ & ఐసీఆర్‌పీలకు ఐదు రోజుల శిక్షణ





**రాయచోటి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 16**

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీమేనేజ్డ్‌న్యాచురల్‌ఫార్మింగ్ (ఏపీసీఎన్ఎఫ్) ఆధ్వర్యంలో ఎఫ్ఎంటీ మరియు ఐసీఆర్‌పీలకు ఐదు రోజుల ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణలో భాగంగా రామాపురం మండలంలో నిర్వహించిన ఫీల్డ్ విసిట్లో భాగంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ వెంకట మోహన్ గారు పాల్గొని మాట్లాడుతూ,

ఐసీఆర్‌పీలు నిర్వహించాల్సిన విధులు, బాధ్యతలను సమగ్రంగా వివరించారు.

గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయ సూత్రాలను రైతుల వరకు చేరవేయడంలో ఐసీఆర్‌పీల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయ విధానాల ప్రయోజనాలురసాయన రహిత పంటల ద్వారా భూమి సారాన్ని కాపాడటం, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం, రైతుల ఆదాయాన్ని పెంచడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా సుధాకర్ అనే రైతు పొలంలో ఏర్పాటు చేసిన కూరగాయల మోడల్, ఏటీఎం మోడల్స్ పరిశీలించారు.

ప్రతి మోడల్‌పై ఐసీఆర్‌పీలకు ప్రాయోగిక శిక్షణ ఇవ్వడంతో పాటు పంటల సరళి సాగు విధానంపై వివరించారు.

మొక్క తర్వాత మొక్క నాటే విధానం ద్వారా పురుగుల నియంత్రణ సాధ్యమవుతుందని, రైతులకు నెలసరి ఆదాయం పెరుగుతుందని వివరించారు. అనంతరం ఇన్‌పుట్ ప్రిపరేషన్‌పై ద్రవ జీవామృతం, ఘన జీవామృతం, సీడ్ పెల్లెటైజేషన్ తయారీ విధానాలు, వాటి ప్రయోజనాలపై శిక్షణ ఇచ్చారు. అలాగే విత్తన గులికల వాడకం, మిశ్రమ విత్తనాలు, సహ పంటల ఎంపిక వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

భూమిలో సూక్ష్మజీవులు మెరుగవ్వడం, నీటి నిల్వ సామర్థ్యం పెరగడం, పురుగుల నియంత్రణకు సహకరించడంవంటి ప్రయోజనాలను వివరించారు.

పలు పండ్ల పంటలతో పాటు బహుళ పంటల సాగు ద్వారా ప్రకృతి వ్యవసాయంలో స్థిరత్వం, భూసార పరిరక్షణ సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా పంటల పెరుగుదలపై వాటి ప్రభావాన్నిచూపిస్తూప్రదర్శన(డెమో) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ రమణ నాయక్, మాస్టర్ ట్రైనర్స్ చిన్న రెడ్డన్న, ఎస్. వెంకటరమణ, మధుకర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మండల సిబ్బంది పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# ఎస్.ఆర్.ఆర్ & వి.సి.ఆర్ జెడ్.పి. హై స్కూల్ శతాబ్ది వేడుకలలో పాల్గొన్నారు ఎమ్మెల్యే.



**జనసముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి. డిసెంబర్.16.**
పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వర్ల కుమార్ రాజా పెదపారుపూడి మండలం వానపాములలోని ఎస్.ఆర్.ఆర్ & వి.సి.ఆర్ జెడ్.పి. హై స్కూల్ శతాబ్ది వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ, "ఇదే నేలపై వందేళ్లుగా వేలాది మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేసి, సమాజానికి అమూల్య సేవలందిస్తున్నారు.

గురువుల త్యాగం, పెద్దల ఆదరణ, పూర్వవిద్యార్థుల సహకారం లేకుండా ఈ శతాబ్ది ప్రయాణం సాధ్యం కాదు. జీవితాన్ని మార్చేది సంపద కాదు, విద్య. విద్య ఇచ్చేది గురువు కనుక, గురువుకు ఇచ్చే గౌరవం ఏ పదవి కంటే గొప్పది" అని అన్నారు.

ఈ శతాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించిన నిర్వాహకులు, గ్రామ పెద్దలు, పూర్వవిద్యార్థుల సంఘానికి శ్రీ కుమార్ రాజా హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

"ఈ పాఠశాల మరిన్ని విజయ శతాబ్దాలను జరుపుకోవాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము , అధికారులు, గురువులు , పూర్వవిద్యార్థులు,కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకుందాం : మాచర్ల బాబు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 16**
మాచర్ల నియోజకవర్గంలోని క్రైస్తవ సంఘాలు, ఫెలోషిప్ లు కలిసి సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకుందాం అని మాచర్ల పట్టణ 30వ వార్డు టీడీపీ అధ్యక్షుడు మాచర్ల బాబు తెలిపారు. 19.12.2025 అనగా శుక్రవారం మాచర్ల పట్టణంలోని వివిఎన్ గార్డెన్ లో సాయంత్రం 6.30ని.లకు జరిగే సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని,
ఈ సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులు పాటు కూటమి నాయకులు, కార్యకర్తలంతా పాల్గొని జయప్రదం చేయాలని మాచర్ల బాబు కోరారు. కార్యక్రమం అనంతరం ప్రేమ విందు కలదు.

# మాజీ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పులుసు యాదగిరి గౌడ్



**జనసముద్రంన్యూస్, తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 16:**
మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదిన సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు. మంగళవారం హైదరాబాదులోని గాదరి కిషోర్ కుమార్ నివాసమునకు వెళ్లి అతనికి పుష్పగుచ్చమును ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినారు. ఆయురారోగ్యాలు కలిగి ఉండి ఉన్నత రాజకీయ హోదాలను పొందుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎప్పుడూ మీపై ఉండాలని అన్నారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram